ANDHRA BHOOMI

SECUNDERABAD, ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

Regd. A-209.

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

వ్యాజ్యములకు 50 అం॥ వరకు కాలం అం॥ 18	4-00
కంట్రాక్టు 100 అం॥ 12 నెలలకు	„ 3-00
కంపెనీలు టెండర్లు, కొన్ని నోటీసులు	„ 6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	„ 4-00

సంపుటి 3: సంచిక 330 * సికిందరాబాద్ 5-9-1963 గురువారం * 6 పేజీలు: 7 నయాపైసలు

వసుధైక ప్రభుత్వమే మానవాళి మనుగడకు ఏకైక మార్గం

ఫెడరలిస్టుల మహాసభలో శ్రీ నెహ్రూ, అట్లీ ఉద్బోధ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ (పి. టి. ఐ)

మానవజాతి మనుగడకు వివిధ దేశాలమధ్య శాంతి సహకారాల సాధనకు న్యాయ సూత్రాలకు అనుగుణమైన వసుధైక ప్రభుత్వ వ్యవస్థను ఏర్పాటు చేయటమే ఏకైక మార్గమని ప్రధాని నెహ్రూ, లార్డ్ అట్లీలు నేడు వక్కాణించారు.

ఇక్కడ, ప్రపంచ ఫెడరలిస్టుల అఖిల భారత తొలి మహాసభలో శ్రీ నెహ్రూ, లార్డ్ అట్లీ ప్రసంగిస్తూ, పై విధంగా అన్నారు.

న్యాయసూత్రాల ప్రాతిపదికపై వసుధైక ప్రభుత్వ వ్యవస్థ స్థాపన లక్ష్యసాధనకు నిరాయుధీకరణ, వలసతత్వం, జాతి వివక్షత నిర్మూలన అత్యవసరమని ఉభయులు ఉద్ఘాటించారు.

లార్డ్ అట్లీ, సతి సమేతంగా సభాసదులకి వచ్చినపుడు హర్షధ్వానాలతో ఘన స్వాగతం చెప్పారు. కరాచీనుండి విమానంలో ఇక్కడకు వచ్చినవెంటనే లార్డ్ అట్లీ ఈ సభకు హాజరైనారు.

వసుధైక ప్రభుత్వ వ్యవస్థ అందరాని లక్ష్యం కాదనీ, సంపూర్ణ నిరాయుధీకరణ అమలులోకి వచ్చిన వెనుకనే, ప్రపంచరాజ్యాల భీతికి ప్రధాన కారణాలు మటుమాయం కాగలవన్న లార్డ్ అట్లీ అభిప్రాయంతో ప్రధాని నెహ్రూ ఏకీభవించారు. అది సంభవించిన నాడు వసుధైక ప్రభుత్వ వ్యవస్థ స్థూలరూపం ధరించగలదని అన్నారు (శ్రీ నెహ్రూ).

నవజీవనానికి ఇండియా నాయకత్వం

లార్డ్ అట్లీ తమ ప్రసంగంలో తాను వివిధరకాల పరిస్థితులను ఎదుర్కొన్న రాజకీయ అయినప్పటికీ, వసుధైక ప్రభుత్వ వ్యవస్థ లక్ష్యంలో తమకు విశ్వాసం కలదని అన్నారు.

ఆయుధ విస్తరణచేసి, సహకారాన్ని అభివృద్ధి పరచుకోవడానికి వివిధ దేశాలను ప్రోత్సహించవలసినదిగా ఎ దేశమైనా బ్రజ్యరాజ్య సమితిలో విజ్ఞప్తి చేయడం తమ జీవిత కాలంలో సాధ్యం కావచ్చు

(మిగతా 5వ పేజీలో)

నేడే రాష్ట్రపతి రాధాకృష్ణన్ 76 వ జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 (పి.టి.ఐ)

రాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ 76 వ జన్మదినోత్సవం రేపు జరుగనున్నది. ఈ సందర్భంలో త్రివిధ దళాల అధిపతులూ శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్రపతికి సందేశాలు పంపారు.

ఉదయం 7—45 గంటలకు అంతరంగిక సిబ్బంది శుభాకాంక్షలు తెలుపుతారు. 8 గంటలకు ఉపరాష్ట్రపతి, ప్రధాని, మంత్రులు పార్లమెంటు సభ్యులు రాష్ట్రపతిని కలుసుకొని శుభాకాంక్షలు తెలుపుతారు. 9—15 నుండి మొగల్ ఉద్యాన వనంలో ప్రజలకు రాష్ట్రపతి దర్శనమిస్తారు. సాయంత్రం 5—30 గంటలకు బాల్ కంజి బారినిభ్యులమ కలుసుకొని వారు ఏర్పాటుచేసే పాంప్కృతిక ప్రదర్శనాలను తిలకిస్తారు ఆ పిమ్మట భక్తి గీతాలను, రవీంద్ర సంగీతం ఆయన వింటారు,

రుణకోటీశ్వరులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 (పి టి ఐ)

ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తేదీనాటికి దేశంలో కోటిరూపాయలు అంతకు పై బడిన ఆదాయపుపన్ను బాకీ చెల్లించవలసి ఉన్న వారిసంఖ్య ఎనిమిదని ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు రాజ్యసభలో శ్రీ ఎ. ఎమ్ తారిఖ్ కు సమాధానమిస్తూ తెలిపారు.

ప్యాసింజర్ ప్రమాదంలో 17 మందికి గాయాలు

కటిహార్, సెప్టెంబర్ 4

ప్రయాగనుండి జోగ్‌బానికి వెళుతున్న ఫాస్ట్ ప్యాసింజర్ నేటి ఉదయం మహేశ్ కుంత్, వప్రాహా స్టేషన్ల మధ్య పట్టాలు తొలగగా జరిగిన ప్రమాదంలో 17 మంది ప్రయాణీకులు గాయపడ్డారని ఇక్కడికిచేరిన వార్తానుబట్టి తెలుస్తున్నది

కృశ్చేవ్ పర్యటన వల్ల యుగస్లావ్, రష్యాల మైత్రి దృఢతరం

బెల్గ్రేడ్ సెప్టెంబర్ 4

గత డిసెంబర్ నెలలో టిటో రష్యా పర్యటన కాలంలో ఉభయదేశాల మధ్య నెలకొన్న స్నేహ సుహృద్భావాలు ఇటీవల రెండు వారాలపాటు యుగస్లావియాలో కృశ్చేవ్ జరిపిన పర్యటనలో దృఢతరమైనట్టుగా ఇక్కడి విదేశ వ్యవహారాల నిపుణులైన వారు భావిస్తున్నారని పి. టి. ఐ. ప్రత్యేక విలేఖరి శ్రీ వరదాచారి వ్యాఖ్యానిస్తున్నారు.

ఉభయ దేశాలమధ్య సైద్ధాంతిక విభేదాలు సమసిపోయాయనీ, శాశ్వతమైన, సుస్థిరమైన ప్రాతిపదికపై అన్ని విషయాలు సంపూర్ణంగా రాజీ కుదిరినదనే విషయం కృశ్చేవ్ ప్రసంగాలలో స్పష్టపడింది.

సోషలిస్టు సమాజ స్థాపనకుయుగస్లావియా స్వీకరించిన మార్గం మార్క్సిస్టు లెనినిస్టు సూత్రాలకు అనుగుణమే అని; వర్కర్స్ కౌన్సిల్స్ రివిజనిస్టు లక్షణాలని సోవియట్ నాయకులు లోగడ తీవ్రంగా విమర్శించారు. టిటో జనకరమని, అభ్యుదయకరమని కృశ్చేవ్ ప్రశంసించారు.

లిస్బన్‌కు ఉథాంట్ దూత

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 4 (ఎ.పి)

అంగోలా, మొజాంబిక్, పోర్చుగీస్ గినీలకు స్వాతంత్ర్యం ఇచ్చే విషయంపై పోర్చుగల్ ప్రభుత్వంతో చర్చలు జరిపే నిమిత్తం ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ తమ ఉపకార్యదర్శి శ్రీ గాండ్రిపి కె. జె అమ్రాపి (ఘనా)ని వచ్చేసోమవారంనాడు లిస్బన్ పంపుతున్నారు.

భద్రతామండలి తీర్మానంలోని కొన్ని అంశాలను స్పష్టీకరించే నిమిత్తం లిస్బన్ రావలసినదని పోర్చుగీస్ ఉథాంట్ ను ఆహ్వానించింది.

లిస్బన్ కూ తమకు మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను నిన్న వెల్లడించారు. శ్రీ అమ్రాపిని లిస్బన్ పంపడంపట్ల పోర్చుగీస్ ప్రభుత్వంహర్షం ప్రకటించినట్టు కూడా ఉథాంట్ తమ ప్రకటనలో పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో ఖాండువా గ్రామస్థులపై పోలీస్ కాల్పులు

ముగ్గురి మరణం: పెక్కుమందికి గాయాలు

కలకత్తా సెప్టెంబర్ 4 (పి. టి. ఐ)

మురిదాబాద్ జిల్లా జాంగిపూర్ సబ్‌డివిజన్‌లోని ఖాండువా గ్రామంలో వందమంది గ్రామస్థులపై మొన్న పోలీసులు కాల్పులు జరిపిన ఫలితంగా ముగ్గురు మరణించినట్టు, పెక్కుమంది గాయపడినట్టు ఇక్కడ పోలీస్ ప్రధాన కార్యాలయానికి చేరిన వార్తాల ద్వారా తెలుస్తున్నది.

ఖాండువాలోని ఒక రైతుకు చెందిన జనుం పొలంలో అక్రమంగా వందమంది పంటకోసుకున్నారనే ఫిర్యాదును పురస్కరించుకొని ఆ గ్రామానికి పోలీసులను తరలించారు. పోలీసులు ఆ ప్రదేశానికి వెళ్ళగానే వారు పోలీసులపై దాడి జరిపారనీ, ఆత్మరక్షణార్థం కాల్పులు జరపవలసి వచ్చినదనీ పోలీసులు తెలిపారు.

కడప జిల్లాలోకెల్లా ఉత్తమమైనదిగా నిర్ణయింపబడిన రంగ సముద్రం రేడియో గ్రామీణ చర్చాగోష్ఠికి బహుమతి రూపంలో 500 రూపాయలు విలువచేసే వ్యవసాయ పరికరాలను కలెక్టర్ శ్రీ బి. సుదర్శన్ అందజేసినప్పటి దృశ్యం

"అకుంఠిత దేశభక్తుడు, అచంచల అభ్యుదయవాది"

నగర సంతాప సభలో అల్లూరికి సంజీవరెడ్డి, వి. బి. రాజు ప్రభృతుల జోహార్లు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ సెప్టెంబర్ 4

నిన్నటి రోజున ఇక్కడ కాలధర్మం చెందిన అల్లూరి సత్యనారాయణరాజు త్యాగ నిరతిని అకుంఠిత దేశభక్తిని, కార్యదీక్షను అసమాన కార్యదక్షతను నేడిక్కడ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యాన జరిగిన సంతాప సభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి శ్రీ మాడపాటి హనుమంతరావు. శ్రీ వి. బి. రాజు ప్రభృతులు మహోజ్వలంగా ప్రశంసిస్తూ జోహార్లు అర్పించారు

సభకు అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి స్వర్గీయ సత్యనారాయణ రాజుకు జోహార్లు అర్పిస్తూ మరణ సమయానికి ఆయన వయస్సు ఎక్కువేమీ లేకపోయినప్పటికి 30 సంవత్సరాల రాజకీయ జీవితాన్ని చెరపరాని అన్నారు. తోటి కాంగ్రెస్ వాదిగా రెండు దశాబ్దాలకు పైగా అల్లూరితో తమకు పరిచయం ఉన్నట్టు ముఖ్యమంత్రి అన్నారు. సమష్టి ఆశయాలు కార్యక్రమాలు కామిరుపురిని అత్యంత సన్నిహితం చేసాయనీ, కామిరుపురూ కష్టసుఖాలను కలిసే అనుభవించామని ముఖ్యమంత్రి అన్నారు. అయినా కామిరుపురి మధ్య అభిప్రాయ భేదాలు ఉంటూండేవనీ. అయితే అవి రాజకీయ ప్రాధాన్యం కలవే కాని వ్యక్తిగత ద్వేషం వల్ల ఉత్పన్నమైనవి కాదని ముఖ్యమంత్రి వివరించారు. రాజకీయ జీవితంలో అభిప్రాయ భేదాలు అనివార్యమని స్వర్గీయ కళా వెంకటరావుతో కూడా తమకు సన్నిహితత్వం ఉండేదనీ, అయినా కళావారుగనను వ్యక్తిగతీకించిన సందర్భాలు లేకపోలేదని ముఖ్యమంత్రి అన్నారు ఈ అభిప్రాయ భేదాలను ఉపయోగించుకోవాలని యత్నించిన శక్తులు కొన్ని ఎల్లప్పుడూ ఉంటూనే వచ్చాయని ఆయన వివరించారు.

'సోషలిజంలో అచంచల విశ్వాసం'

రాజకీయాలలో అల్లూరి తీవ్ర వాది అనీ ఆయన అంచంలమైన జాతీయవాది అనీ, సోషలిజంలో ఆయన విశ్వాసం

(మిగతా 5వ పేజీలో)

సైగాన్ బౌద్ధులకు సమర్థనగా జపాన్ యువతి ఆత్మాహుతి

టోక్యో, సెప్టెంబర్ 4 (రాయిటర్)

దక్షిణ వియత్నామ్‌లో బౌద్ధులపై ప్రభుత్వహింసాకాండపట్ల నిరసనగా జపాన్ యువతి నిన్న ఇక్కడ తన శరీరంపై పెట్రోలుపోసుకొని నిప్పు అంటించుకొని ఆత్మాహుతి గావించింది.

బౌద్ధులపై అత్యాచారాలను నిలిపి వేయవలసిందిగా ప్రెసిడెంట్ దిన్ జెమ్‌కు విజ్ఞప్తిచేసే సమిత్తం ఒక ప్రతినిధి వర్గాన్ని పక్షివియత్నామ్‌కు పంపించాలని నిన్న ఇక్కడ జరిగిన సమావేశంలో బౌద్ధులు తీర్మానించారు.

జెమ్ ప్రభుత్వానికి రాజ్‌భోజ్ సలహా

కలకత్తా, సెప్టెంబర్ 4 (పి టి ఐ)

దక్షిణ వియత్నామ్‌లో బౌద్ధులకు ప్రభుత్వానికి మధ్యవచ్చిన తగాదాను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, భారత బౌద్ధసమాఖ్య అధ్యక్షులు శ్రీ పి.యన్. రాజభోజ్ సూచించారు

బోర్డుబ్లెయిర్ నుండి, నిన్న తిరిగి వచ్చినవరువాత ఒక పత్రికా ప్రకటన చేస్తూ, బౌద్ధులకు ప్రభుత్వానికి మధ్య సాధ్యమైనంత తొందరలో శాంతియుత పురిష్కారం కుదిరి, వారిమధ్య పాత స్నేహ సౌహార్దత్వాలు స్నిగ్ధిపొందుతాయనే ఆశాభావాన్ని, ఆయన వెలబుచ్చారు.

స్విస్ విమాన ప్రమాదంలో 80 మంది దుర్మరణం

ఉత్తరస్విట్జర్‌ల్యాండ్, సెప్టెంబర్ 4 (రాయిటర్)

స్విట్జర్లాండ్‌కు చెందిన ఒక జెట్ విమానం కూలిపోయి దానిలోఉన్న 80మంది చనిపోయారు. వీరిలో 40 మంది ఆ ప్రాంతానికి చెందిన ఒక గ్రామవాసులు

ఈ ప్రయాణీకులలో బ్రిటన్, అమెరికా, ఇజ్రాయెల్, ఈజిప్టు, ఫ్రాన్సియా, బెల్జియం దేశస్థులు ఆరుగురు ఉన్నారు.

జెనీవా మీదుగా రోమ్ వెళ్ళడానికి జ్యూరిచ్ నుండి ఈవిమానం బయలుదేరిన 5 నిమిషాలకే ఒక బంగాళా దుంపల చేనులో కూలిపోయింది.

కూలిపోయిన ఈ విమానం భాగాలు అన్ని దిక్కులకు 700 గజాల దూరం వరకు విసరి వేయబడ్డాయి. విమానం కూలిపోయినప్పుడు సంభవించిన పేలుడు ఫలితంగా దట్టంగా లేచిన పల్లని పొగ వాలుగు గంటల కాలము ఆ ప్రాంతం అంతా కప్పివేసింది.

ఈ విమాన సంస్థ చరిత్రలో ఇంతటి ఘోర ప్రమాదం మున్నెన్నడూ జరుగనట్లు తెలుస్తున్నది.

గ్రీన్‌లాండ్స్ వద్ద గోరా సత్యాగ్రహం నేడే ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అధికార నివాసమైన గ్రీన్‌లాండ్స్ ఎదుట లోగడ శాంతి ప్రకటించినట్టుగా రేపు ఉదయం సత్యాగ్రహం ప్రారంభమౌతుందని సత్యాగ్రహ సమాజ్ అధ్యక్షుడు శ్రీ గోరా నేడిక్కడ అన్నారు.

సత్యాగ్రహం జరిపే బృందంలో శ్రీ గోరా, ఆయన సతి శ్రీమతి జి. సరస్వతి, మరి ఇద్దరు మహిళలు, కాళా, రంగారెడ్డి, మరిముగ్గురు పాల్గొంటారు సత్యాగ్రహుల బృందం రేపు ఉదయం 7—30 గంటలకు దోమలగూడాలోని లిబర్టి టాకీస్ నుండి బయలుదేరి, సెంట్రల్ టేరియట్, రోడ్డు, ఖైరతాబాద్ పోలీసు జీగూడా, పంజగుట్ట మీదుగా 9—30 గంటలకు గ్రీన్‌లాండ్స్‌కు చేరుకొంటుంది.

పరిజాస్వామ్యంలో, ప్రత్యేకించి ఇండియా వంటి పేద దేశంలో అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధుల ఘనత, ఆడంబరంకోసం అనవసరపు ఖర్చు తగదని నేడిక్కడ ఇంటర్వ్యూలో శ్రీ గోరా పునరుద్ఘాటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తమ ప్రస్తుత నివాసం నుండి యక్స్. యల్. ఎ. క్వార్టర్స్‌కు మారాలన్న దేశేటి నుండి ప్రారంభం కావున్న సత్యాగ్రహం తక్షణ అశ్యర్థన.

ఇజ్రాయిల్-సిరియా సరిహద్దు సంఘటన :

భద్రతామండలిలో అమెరికా, బ్రిటన్‌ల తీర్మానంపై రష్యా వీటో

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 4 (రాయిటర్)

సిరియా సరిహద్దులలో ఇద్దరు ఇజ్రాయిల్ దేశస్థులను హత్యచేయడాన్ని గర్హిస్తూ అమెరికా, బ్రిటన్లు సంయుక్తంగా ప్రతిపాదించిన తీర్మానంపై భద్రతా మండలిలో నిన్న వీటో ప్రయోగించింది.

భద్రతామండలిలో రష్యా తన వీటో ప్రయోగించడం ఇది 101 సారి.

అమెరికా, బ్రిటన్లు ప్రతిపాదించిన ముసాయిదా తీర్మానానికి మొత్తంపై వ్యతిరేకంగానే వోటు చేసింది. చెనిఅలా వోటింగ్‌లో పాల్గొనలేదు. భద్రతా మండలిలోని మిగతా సభ్యులందరూ తీర్మానానికి అనుకూలంగా వోటు చేసారు. అందువల్ల ఈ తీర్మానానికి భద్రతామండలి ఆమోదం లభించకుండా ఉండే నిమిత్తం రష్యా వీటో ప్రయోగించింది.

సిరియా సరిహద్దులలో ఇద్దరు ఇజ్రాయిల్ దేశస్థులను హత్యచేయడం పట్ల "గర్హానికి మారుగా "విచారం" ప్రకటిస్తూ అమెరికా, బ్రిటన్‌ల తీర్మానాన్ని నవలంబించాలని మొదటి ప్రతినిధులు లోగడ సూచించిన విషయం పాఠకులకు విదితమే.

హంతకులు జోర్డాన్ నదివైపునుండి వచ్చి తిరిగి అటే వెళ్ళిపోయారని సమితి బృందం దర్యాప్తులో తెలియట్టు పేర్కొంటూ, దీని అర్థం సిరియా దేశస్థులే హంతకులని తేలుతున్నదని అమెరికా, బ్రిటన్‌లు వాదించాయి. ఈ ఆరోపణను ఖండిస్తూ, నిస్సైనిక మండలంలోని గ్రామంపై ఇజ్రాయిల్ సాయుధ శకటాలు దాడి జరిపాయని సిరియా ప్రత్యారోపణ చేసింది.

ఇద్దరు ఇజ్రాయిల్ దేశస్థులను సిరియా దేశస్థులే హత్య చేసారని సమితి బృందం నిర్ధారించలేదని మొరాకో ప్రతినిధి అన్నారు. సమితి బృందానికి అగుపించిన ఆడుగుజాడలు దర్యాప్తులో పాల్గొన్న ఇతర ఇజ్రాయిల్ దేశస్థులవే అయిఉండవచ్చని ఆయన అన్నారు.

ఈ హత్యకు సిరియాదే బాధ్యతని చూపించడానికి అమెరికా, బ్రిటన్‌లు యత్నిస్తున్నాయని సిరియా ప్రతినిధి ఆరోపించారు.

"మీ వాదానికి ఆధారాలు చూపించడానికి యత్నించారు. కాని కోసం మీరు చేసిన వాదన నిరాధారమైనది. వ్యాయమార్గంలో ఆ పని చేస్తున్నట్టు చూపడానికి యత్నించారు. కాని రాజకీయ కారణాలపైనే మీరు ఈ విధంగా యత్నించారు" అని అమెరికా, బ్రిటన్‌లను సిరియా ప్రతినిధి నిశితంగా విమర్శించారు.

దక్షిణ వియత్నాం పరిస్థితిపై జనరల్ అసెంబ్లీ చర్చకు ఆసియాఫ్రికా దేశాల యత్నం

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 4 (రాయిటర్)

శుక్రవారం 17వ తేదీనుండి ప్రారంభం కానున్న ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో దక్షిణ వియత్నామ్ పరిస్థితిని అత్యంత ప్రధానాంశంగా పరిగణించి చర్చకై అభ్యర్థించాలని 56 ఆసియా, ఆఫ్రికా దేశాల వర్గం నిర్ణయించింది.

సైగాన్ ప్రతినిధి సెర్జన్ జాతి యర్ అధ్యక్షతన ఈ వర్గం నిన్న ఇక్కడ సమావేశమై ఈ నిర్ణయం తీసుకొన్నది.

దక్షిణవియత్నామ్‌లోమానవహక్కుల ఉల్లంఘన జరుగుతున్నదనీ, కేథలిక్కుల పాలకత్వాన ఉన్న ప్రభుత్వం అధిక సంఖ్యాకులైన బౌద్ధులను దారుణ నిర్యాతనాలకు గురిచేస్తున్నదనీ, ఈ సమస్యపై జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం అవసరమనీ సింహళ ప్రతినిధి మాచింతారు.

అయితే జనరల్ అసెంబ్లీ సమావేశం ప్రారంభం కావడానికి ఉన్న వ్యవధి ఏలాగూ స్వల్పమేగనక ఈ సూచన ఆచరణయోగ్యం కాదని సమావేశం అభిప్రాయపడింది. జనరల్ అసెంబ్లీ సమావేశం ఎజెండాలో ప్రాధాన్యతల అంశంగా చేర్చించడానికి యత్నించవలసిందిగా సింహళ ప్రతినిధి సమావేశం అభ్యర్థించింది.

వివిధదేశాల ప్రధానాధ్యక్షులు విదేశాంగ మంత్రులు వారాంతపు జనరల్ అసెంబ్లీ సమావేశం సమర్థవంతమైన చర్చకు తగు వేదిక అని రు. సమావేశం అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది.

నేపాల్ రాజదంపతులు శ్రీనగర్ చేరిక

శ్రీనగర్, సెప్టెంబర్ 4 (పి. టి. ఐ)

అమరనాథ్ తీర్థయాత్ర ముగించుకొని నేపాల్ రాజు మహేంద్ర, రాణి రత్న నిన్నరాత్రి ఇక్కడకు చేరుకున్నారు.

ఇండియాలో నేపాల్ రాయబారి ప్రొఫెసర్ ఎం. బజాల్ కు నిన్నటి ఉదయం జ్వరం వచ్చింది. రాత్రికి జ్వరం కొంచెం తగ్గినట్టు వార్త వచ్చింది.

పార్లమెంటరీ కార్యవర్గ ఎన్నికలలో అమ్మన్నరాజా ఓటమి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

రాజ్యసభ సభ్యుడు శ్రీ సత్యనారాయణ్ శాస్త్రి మృతివల్ల ఏర్పడిన ఖాళీలో కాంగ్రెస్ పార్టీ మెంబరుబార్టి కార్యవర్గ సభ్యునికి శ్రీ సి. డి. పాండే పేరు ఎన్నుకోబడినారు. శ్రీ సి. డి. పాండేపై పోటీ చేసిన రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి అమ్మన్నరాజా 284 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

న్యూయార్క్ పత్తి

న్యూయార్క్, ఆగస్టు 4

మార్చి నెలకు ధర	33—45
డిసెంబరు ధర	35—35

4వ సంయుక్తవారం :

దేవుడా: హైదరాబాద్, అంబర్‌పేట్, సికిందరాబాద్ మరియు ఆంధ్రలోని ముఖ్య కేంద్రాలలో చూడండి

పరిశోధన పద్ధతిలో వరాక నన్ని వేళాలు మీ వ్యాధ యాన్ని స్పందింపచేస్తాయి

శ్రీ సాయి కృష్ణ పిక్చర్స్
పునర్నవ
నవయుగ
నిర్మాత: ఎవి. సుబ్బారావు దర్శకత్వం: కె. ప్రభాకర్ రెడ్డి

రోజు 3 ఆటలు : 2-30, 6-00, 9-30

శ్రీనివాస్-వరంగల్ అశోక్-నిజామాబాద్

పంచాంగం

గురువారం
5-9-1963

శ్రీ శోభకృత్తు సంవత్సర భాద్రపద బహుళ విదియ రాత్రి 7-42 వరకు, ఉత్తరాభాద్ర రాత్రి 1-48 వరకు, వర్జ్యం పగలు 12-39 మొదలు 2-7 వరకు.

వ్యాపారస్తులకు:— వెండి బంగారాలు తేజి, ప్రత్తినూలు తేజి, నూనె దినుసులు తేజి, పొగాకు, పసుపు ధాన్యములు, మిరుగులు తేజి.

రైతులకు:— నూతన పనులు ప్రారంభించుటకు మంచిది. కోతలకు, ధాన్యములు నిలువ చేయుటకు, బావులు త్రవ్వుటకు, ఎరువులు తోలుటకు మంచిది.

మంచి చెడ్డలు:— ప్రయాణాలకు, వ్యాపారవృద్ధి, ఉద్యోగ ప్రయత్నాలకు డబ్బు లాభాదేవీలకు, అధికారుల దర్శనములకు, సహాయము పొందుటకు, సంఘ, రాజకీయాలకూ మంచిది.

అదృష్ట సంఖ్యలు:— 8-5-2.

ఆంధ్రభూమి

గురువారం, సెప్టెంబర్ 5-'63

నేహా నివేదికపై చవాన్ ప్రకటన

నేహా మహాజనాలు, దర్యాప్తు నివేదికపై లోక్‌సభలో శ్రీ చవాన్ చేసిన సుదీర్ఘ ప్రకటన

ఎన్నో విధాల శ్లాఘనీయమైనది; మన మిలిటరీ చరిత్రలోనే అపూర్వమైనది.

ప్రకటన మొదటి వాక్యంనుండి చివరి వాక్యం వరకూ నిర్భీకమైన ఆత్మపరీక్ష. నిజాయితీ తొణికిసలాడుతున్న వి. రక్షణకు సంబంధించిన కొన్ని విషయాలు గుప్తంగా ఉంచబడినా, ప్రకటనలో ఏమీ దాపరికం లేదు. జరిగిన పొరపాట్లు అంగీకరించబడ్డాయి. సమగ్రమైన పరిశీలన జరిపి, యదార్థాన్ని ధైర్యంగా అంగీకరించి పొరపాట్లను పరిదిద్దుకోవాలనే తహతహ ప్రభుత్వానికి పూర్తిగా ఉన్నది.

ప్రభుత్వ విధానంలో అది గొప్ప మార్పు; రక్షణ శాఖ నిర్వహణలోనే పరివర్తనం వచ్చింది. వెనుకటి అధినేతలు పొరపాట్లు చేశారనేది అంగీకరించాక, విధానాలను చిత్తశుద్ధితో సరిదిద్దుకుంటున్నాక, వెనుకటి అధినేతలపట్ల కార్పణ్యం చూపి చర్య తీసుకోవాలని పట్టుబట్టడం అసమంజసం; అవాంఛనీయం కూడా. ఎవరినీ దుయ్యబట్టడానికి కాదనీ, అసలేమి జరిగిందో, ఎక్కడ తప్పులు చేసామో తెలుసుకుని విధానాన్ని మార్చుకోవడం కోసమే దర్యాప్తు జరిపించామనీ శ్రీ చవాన్ ముందే స్పష్టం చేశారు.

రక్షణ మంత్రి ప్రకటనవల్ల కొన్ని సంగతులు స్పష్టమైనాయి. మన సైనికులు దెట్టదనంలో, సామర్థ్యంలో,— ప్రపంచంలో ఏ సైనికులకూ తీసిపోరు. మనకున్న ఆయుధాలు ఇతర రక్షణ సామగ్రి— అవికూడా చైనీయుల ఆయుధాలకు సామగ్రికి సాటి వచ్చేవిగానే ఉన్నాయి: ఆయుధ లోపం. సామగ్రి లోపం లేదు. ఐతే - చిక్కు ఎక్కడ వచ్చిందంటే. యుద్ధం జరిగే ఎత్తైన పర్వత సానువులకు సకాలంలో బాటిని సమృద్ధిగా తరలించే ఏర్పాట్లలో లోపం ఉంది. వాహనాలు కొంచెం పాతవి: రవాణా చేసే పద్ధతులలో అనుభవం కొరవడింది. అందుకు కారణం ఒకటే పర్వత దిశగా చైనా నుండి దాడి వస్తుందని ఊహించలేకపోవడంవల్ల సన్నద్ధమయే శిక్షణ సైన్యం పొందలేదు: కీలకమైన పొరపాటు అదే: ఆ ఒక్క అంశం నుండే పరాజయం కారణాలన్నీ ఆవిర్భ[illegible]

[illegible] ఈ సమావేశానికి శ్రీ [illegible] అధ్యక్షత వహించారు.

యైన సమాచారాన్ని ముందుగా సేకరించడంలో విఫలమైంది. చైనీయుల సైనిక విన్యాసాలు, సంఖ్యాబలం, వాళ్ల అలవాట్లు, యుద్ధ పద్ధతులు మొదలైన ఎన్నో అత్యవసర వివరాలను మిలిటరీ గూఢచారి శాఖ ముందుగా తెలుసుకోలేకపోయిందని చవాన్ అంగీకరించారు. ఆ శాఖను శాశ్వతంగా రద్దు చేయడం జరిగింది. ఇప్పుడు స్వయంగా సర్వే చేసి సముచిత చర్యలు తీసుకుంటున్నానని హామీ యిచ్చారు.

పై కారణంవల్ల ఉన్నత శ్రేణి కమాండర్ల పొరపాట్లు, తప్పుడు అంచనాలు ఆవిర్భవించి ఉండాలి. జూనియర్ కమాండర్లు మొదలు బ్రిగేడియర్ హోదా వరకూ అందరూ సమర్థంగా వ్యవహరించారనీ అంతకన్న పై స్థాయి కమాండర్లు పొరపాట్లు చేశారనీ చవాన్ ప్రకటన అంగీకరిస్తున్నది. యుద్ధ ప్రాంతం ఎటువంటిదో పరిచయం లేకండానే స్థానిక కమాండర్లకు ఆజ్ఞలు జారీ చేసి, యుద్ధ ప్రాంతం, భౌగోళిక పరిస్థితులు తెలిసి వ్యవహరిస్తున్న స్థానిక కమాండర్ల వ్యూహాలలో లెలిసీ తెలియని జోక్యం పైనుండి కలగడంవల్ల కొన్ని దుష్ఫలితాలు వచ్చాయనీ తేలింది.

రాజకీయంగా తప్పుడు అంచనాలు,తత్ఫలితంగామిలిటరీ గూఢచారి శాఖ ప్రమత్తత, అగ్ర కమాండర్ల అసమర్థత, మొదలైనవి తోడై మనకు పరాజయాన్ని తెచ్చిపెట్టాయి.

నిజాన్ని అతినాజూకుగా కాని నిర్భయంగా సరళంగా వివరించిన శ్రీ చవాన్ అభినందనీయులు; దర్యాప్తు చేసిన వారి ధైర్యం, పరిజ్ఞానం అంతకన్న అభినందనీయమైనవి. గతంలో ఏమి జరిగినా, యిప్పుడు ఆత్మ శోధన చేసుకుని, భ్రాంతులు తొలగించుకుని, పొరపాట్లు యికముందు జరగకుండా ప్రభుత్వం జాగ్రత్త పడి పద్ధతులను మార్చుకుంటున్నదనే విశ్వాసం చవాన్ ప్రకటన కలిగిస్తున్నది. మనకు కావలసిందీ అదే; లోగడ తప్పుడు చేసిన వారిపై కక్ష సాధించడంవల్ల ఒరిగేదేమీలేదు.

మూల నివేదిక గుప్తంగా ఉంచడం సహజం; దానిని పూర్తిగా ప్రజల ముందుంచడం హానికరం. కాని, ఆ నివేదిక మన మిలిటరీ చరిత్రలోనే కొత్త అధ్యాయాన్ని తెరుస్తుందనడంలో సందేహంలేదు. పాశ్చాత్య దేశాలకు బోలెడంత మిలిటరీ చరిత్ర, మిలిటరీ సైన్సు, ఉన్నాయి. ఎప్పటి కప్పుడు కొత్త అనుభవాలను పరిశీలించి శాస్త్రీయంగా పరిశోధించి మిలిటరీ సైన్సుకు చేరుస్తూంటారు మనకు అటువంటి సైన్సు, చరిత్ర, అభివృద్ధి అయే అవకాశం యింతవరకూ రాలేదు. పాతకాలపు యుద్ధ తంత్రాలు నేడు నిరుపయోగం; ఈ శతాబ్దాన్ని తీసుకుంటే రెండవ ప్రపంచ యుద్ధం ముగిసే వరకూ మనం పరాధీనంలోనే ఉన్నాము. ఇంతవరకూ ఇంగ్లండులో శిక్షణ పొందుతూ వచ్చిన మన ఆఫీసర్లు అక్కడి మిలిటరీ సైన్సును అభ్యసించి వచ్చినవారు.

పశ్చిమ దేశాల మిలిటరీ సైన్సు, అక్కడి భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగారూపొందినట్టిది. ఇప్పుడు మనకు కలిగినది కొత్త అనుభవం. ఆసియాలో కల్లా అగ్ర దేశాలైన ఇండియా — చైనాల మధ్య పర్వత ప్రాంతాలలో, ఎత్తైన సానువులలో యుద్ధం జరిగింది. ఆ అనుభవాన్ని ఆధారం చేసుకుని మనం మన మిలిటరీ సైన్సును అభివృద్ధి పరచుకోవాలి. చైనా నియంత మావో సే-టుంగ్‌కు అపారమైన మిలిటరీ అనుభవం ఉంది. అతని సేనాధిపత్యం క్రిందట చరిత్రాత్మకమైన "8వ రూటు సైన్యం" దీర్ఘ సంవత్సరాలు పోరాడింది. అంతేకాక గెరిల్లా యుద్ధ తంత్రం పైన మావో సే-టుంగ్ వ్రాసిన పాఠ్య గ్రంథం అత్యంత ప్రామాణికమైనదంటారు. పశ్చిమదేశాల మిలిటరీ శిక్షణాలయాలలో కూడా ఆ గ్రంథాన్ని అధ్యయనం చేస్తారట అటువంటి శత్రు దేశంతో వ్యవహరించాలంటే, ఆ రీత్యా మన మిలిటరీ సైన్సు అభివృద్ధి చెందవలసి ఉంది. అందుకు మొన్నటి నివేదిక ఉపకరిస్తుంది.

రక్షణ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పు

ప్రభుత్వం అధికార ప్రకటన చేయాలని భూపేష్‌గుప్త అభ్యర్థన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4 (పి.టి.ఐ)

దేశరక్షణ నిబంధనల విషయంలో సుప్రీంకోర్టు తీర్పుపై ప్రభుత్వం అధికార ప్రకటన చేయాలని రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్త నేడు కోరారు.

సుప్రీంకోర్టు తీర్పువల్ల శీఘ్రపరిస్థితి ఉత్పన్నమైనదనీ, ఇప్పుడున్న రూపంలో ఆశాసనం రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధమని శ్రీ గుప్త వాదించారు.

సుప్రీంకోర్టు ప్రభుత్వవాదనకే అంగీకరించిందనీ, అల్లాహాబాద్ హైకోర్టు తీర్పును కొట్టివేసినదని న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ.కె.సేన్ వివరించారు.

ఈ విషయంపై ప్రధాని ప్రకటన చేయాలని శ్రీ గుప్త కోరగా దానిపై ఇక ఏమాత్రం చర్చకు అనుమతించబోనని సభాధ్యక్షుడైన డాక్టర్ జాకీర్ హుస్సేన్ అన్నారు.

లాహోర్ వార్తాపత్రిక 'సివిల్, మిలిటరీ' గజిట్ మూసివేత

రావల్పిండి, సెప్టెంబర్ 4 (పి. టి. ఐ)

సివిల్,మిలిటరీ అనేలాహోర్ వార్తాపత్రికను వేటినుండీ మూసివేశారు.

ఈ పత్రికను మూసివేస్తున్నట్లు యాజమాన్యవర్గం గతరాత్రి ప్రకటించింది.

ప్రచురణను ప్రారంభించిన 9వ సంవత్సరాలకు మూసివేయవలసి వచ్చినందుకు ఎంతో విచారిస్తున్నట్లు వేటి సంచికతో యాజమాన్యం పేర్కొన్నది. పత్రికాప్రచురణ ఇంకేమాత్రమూ కొనసాగించలేని పరిస్థితి ఏర్పడినట్లు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

మూసివేతకు కారణమేమిటో పేర్కొనలేదు. అయితే, తీవ్రంగా నష్టం వాటిల్లడమే కారణమని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

పత్రికను మూసివేయడం వల్ల 50 మంది జర్నలిస్టులతో సహా 200 మంది ఉద్యోగులు కొల్పోతారు, డిస్టన్ చర్చిల్ ఒకప్పుడు ఈ పత్రికలో పని చేసారు.

తమ నిర్ణయం పై పునరాలోచించుకోవాలని పాకిస్తాన్ ప్రెస్ సిబ్బంది కార్యవర్గం యాజమాన్యాన్ని అభ్యర్థించింది. ఈ విషయంలో ప్రభుత్వంజోక్యం చేసుకోవాలని కూడా ఈ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

సదాశివపేటహైస్కూలు విద్యార్థి సంఘం ఎన్నికలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సదాశివపేట, సెప్టెంబరు 4

సదాశివపేట జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థి సంఘం ఎన్నికలు ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణక్రింద ఆగస్టు 28 తేదీన జరిగింది. ఈ క్రిందివారి ఎన్నికయినారు.

కె. విశ్వనాథం, ఉపాధ్యక్షుడుగానూ యం. డి. జాకీర్ అలీ, కార్యదర్శిగానూ యం. సింగారెడ్డి సంయుక్త కార్యదర్శిగానూ ఎన్నికైనారు.

కమలాపురంలో గణపతి నవరాత్రులు

కమలాపురం సెప్టెంబర్ 4

కమలాపుర గ్రామమందు గణపతి నవరాత్రుత్సవాలు హరికథలు,భజనలు [illegible]కథలు, పురాణ కాలక్షేపాలతో అతి వైభవముతో జరుపబడినవి. శ్రీరామమూర్తి భాగవతపురాణాలక్షేపం కూడ జరిగింది. పలుగురూబాబ్ జ్ఞాన డెవలప్ మెంటు ఆఫీసరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రము స్థాపన విషయంలో ఆగస్టు 31 నాడు కమలాపురం వచ్చినప్పుడు ప్రజలు అత్యుత్సాహంతో వారి పలహారాలను పాటించి గ్రామ సభమున సుమారు 70 వేలు యివ్వగలమని వాగ్దానం చేసారు.

రాజకీయ పర్యావలోకనం

కామరాజ్ పథకం: రాష్ట్ర రాజకీయాలు

కాంగ్రెసు సంస్థ పునరుజ్జీవనానికి అమలు జరిపిన కామరాజ్ ప్రణాళిక ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయ పాలక వ్యవస్థలలో ఎట్టి మార్పులుండవని ఇప్పుడు ధృవపడిపోయింది. శ్రీ సంజీవరెడ్డికి చలనం ఉండదు. ప్రస్తుత శాసనసభ గడువుకాలం పూర్తయ్యే వరకూ శ్రీ సంజీవరెడ్డి రాష్ట్రముఖ్యమంత్రిగానూ, శాసనసభ కాంగ్రెసు పార్టీ నాయకులుగానూ ఉండిపోవడం తథ్యం.

డాక్టర్ గోపాలరెడ్డి

కేంద్రమంత్రి పదవినుంచి వైదొలగుతున్న డాక్టర్ తెన్నేటి గోపాలరెడ్డి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యకలాపాలలో ప్రముఖపాత్ర వహించగలరనీ, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శాకిపోతి మరొక హోదాలో ఆయన ప్రదేశ్ కాంగ్రెసుకు సేవచేయగలరనీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సంకేతపరచారు. నాతో అన్నారు డాక్టర్ గోపాలరెడ్డి ప్రదేశ్ కాంగ్రెసు కోరిన విధంగా సేవచేయడానికి తమ సంసిద్ధతను తెలియజేశారు.

ఇటు పరిపాలనా విషయాలలోనూ, అటు సంస్థకు సంబంధించిన వ్యవహారాలలోనూ గణించిన దీర్ఘకాలిక అనుభవం దృష్ట్యానూ, ఏ వర్గానికి చెందకుండా పక్షపాతరహితమయిన వైఖరిగల డాక్టర్ గోపాలరెడ్డి ప్రదేశ్ కాంగ్రెసు వర్గాలలో సామరస్యాన్ని పెంపొందించి రాష్ట్ర కాంగ్రెసులో సమైక్యతను సైతం పెంపొందించగలరన్న ప్రగాఢ విశ్వాసాన్ని శ్రీ సంజీవరెడ్డి వెలిబుచ్చారు. సంస్థాగత వ్యవహారాలు పరిపాలనా విషయాలు రెండింటికీ అమూల్యమైన ఆయన సలహాలు సూచనలు లభించి ఇరువర్గాల వారికీ ప్రయోజనం సిద్ధించగలదు.

శ్రీ సంజీవయ్య

శ్రీ దామోదరం సంజీవయ్య కేంద్రంలో మంత్రి అయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేంద్రమంత్రి పదవినుంచి శ్రీ జగ్జీవనరాం వైదొలగిన తరువాత కేంద్రంలో హరిజన మంత్రి ఎవరూ ఉండరుగనుక శ్రీ సంజీవయ్యకు అందుకు తగిన వారైనందున ఆయనకు కేంద్రంలో మంత్రి కావడం ఇంచుమించు ఖాయం అనవచ్చు, పైపెచ్చు కేంద్ర మంత్రిమండలిలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం కూడ ఆ విధంగా లభించినట్లవుతుంది. శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు కావడానికి చాల అవకాశం ఉందని కూడా శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

కాంగ్రెస్‌లో సమైక్యత

కాంగ్రెసు సంస్థలో సామరస్య సమైక్యతలు పెంపొంది ప్రజాశ్రేయస్సు కోసం కాంగ్రెసు వాదులందరూ కలిసికట్టుగా పని చేయాలన్న అవసరాన్ని కామరాజ్ ప్రణాళిక వ్యక్తం చేస్తున్నది.

శ్రీ సంజీవరెడ్డి చెప్పినట్లు కాంగ్రెసు సంఘాలు పాలక యంత్రాంగంయొక్క విస్తరణ శాఖలుగా పరిణమించినప్పుడే అది సాధ్యమవుతుంది. పదవీ వ్యామోహం, అధికారం చలాయించే అవకాశాలు పదవిలో ఉన్నవారికి గల సౌకర్యాలే కాంగ్రెసువారిని ఇప్పటివరకూ ఎక్కువగా ఆకర్షిస్తున్నాయి. వారిలో పరస్పర వైషమ్యాలకు కూడా దారితీస్తున్నాయి. అంతేగాక కాంగ్రెసు సంస్థ కంటె ప్రభుత్వ వ్యవస్థ ఆధిక్యమైనదనీ పంస్థద్వారాకంటె ప్రభుత్వం ద్వారా ఎక్కువ సేవచేయవచ్చున్న భావంకూడా వారిలో స్పష్టంగా కనిపిస్తున్నది.

ఈ మన స్తత్వాన్ని మార్చడమే కామరాజ్ ప్రణాళిక ప్రధాన లక్ష్యం. పైపెచ్చు అది మన స్తత్వం తగదని కూడా హెచ్చరిక దానిలో ఇమిడి ఉంది. కాంగ్రెసు సంస్థకు చెందినవారి మన స్తత్వంలో వచ్చే మార్పునుబట్టి కామరాజ్ పథకం జయాపజయాలు ఆధారపడి ఉంటాయి. అట్టి మార్పు లేకపోతే ఆ పథకం విలువ

సి. వి. హెచ్. రావు

ప్రాముఖ్యం సన్నగిల్లి పోతాయి. మంత్రులలో అధికార పదవులలో ఉన్న ఇతరులలో సమతను పెంపొందించి తమ అధికారాలను వ్యక్తిగత పురోభివృద్ధికి గాక ప్రజాశ్రేయస్సుకే వినియోగించాలన్న భావాన్ని ఆ పథకం కలిగిస్తుందా?

వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందం

వాయిస్ ఆఫ్ అమెరికా వెయ్యి కిలోవాట్ల ట్రాన్సుమిటర్ విషయంలో అమెరికా, భారతదేశాల ఒప్పందానికి సంబంధించిన పరిస్థితిని భారత సమాచార రేడియో శాఖ కార్యదర్శి శ్రీ నవాబ్ సింగ్ ఇటీవల హైదరాబాదు వచ్చినప్పుడు వివరించారు. ఆఒప్పందం మార్పే విషయంలో తిరిగి సంప్రదింపులు కొనసాగుతున్నాయని ఆయన చెప్పారు. అంటే ఆ ట్రాన్సుమిటర్ భారతదేశం వాడుక చేసుకోవడానికి ఇదివరలో అంగీకరించబడ్డ షరతులు మార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నమాట. అందుకు సంబంధించిన విషయాలన్నింటినీ ఇప్పుడు భారత ప్రభుత్వ విదేశ వ్యవహారాలశాఖ చూస్తున్నది.

లోగడ కుదుర్చుకున్న ఒప్పందంలోని వాయిస్ ఆఫ్ అమెరికా ప్రసారాలను అమెరికా ప్రభుత్వం వాడుక చేసుకోడానికి సంబంధించిన వివాదగ్రస్థ అంశం విషయాన్ని గురించిన సరయిన వరిసితి ఏమిటంటే అట్టి కార్యక్రమాలు కలకత్తాలోగానీ, ఢిల్లీలోగానీ తయారు కావు. ఆగ్నేయాసియా దేశాలకు ఉద్దేశించబడిన ఆ కార్యక్రమాలు వాషింగ్‌టన్‌లో సే రూపొందించబడతాయి ఆ కార్యక్రమాలలో వాడుకచేసే భాషలు ఆగ్నేయాసియా దేశాల భాషలేగాని ఆంగ్లం బెంగాలీ, ఉర్దూ భాషలు వాడుకచేయరు. ఆ ప్రసారాలను నిర్ణీత వేళలలో ఈ ట్రాన్సుమిటరు ద్వారా రిలే చేయవచ్చు తక్కిన సమయాలలో ఇండియా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రసారంచేయడానికే అది ఉపయోగిపడుతుంది పాకిస్తాన్ ప్రజలను ఉద్దేశించి మనం చేయదలచుకున్న ప్రసారాలు మాత్రం నిషేధించబడతాయి. ఐతే అట్టి ప్రసారాలకు ఈ ట్రాన్సిమిటర్ అవసరం లేదేలేదు.

ఒప్పందంలో మార్పులు

ఒప్పందంలో పరతులు మార్పులు చేయనున్నది, లేక ఆ ఒప్పందం తుదిరూపం ఫలాన విధంగా ఉంటుందనిగాని శ్రీ నవాబ్ సింగ్ చెప్పలేకపోయారు. సమాచార మంత్రిత్వశాఖకు యీ విషయంలో ప్రస్తుతం ప్రమేయం ఏమీలేదు.

మన దేశానికి శక్తివంతమయిన ట్రాన్సుమిటర్ చాల అవసరం. అమెరికా అట్టి ప్రసారక యంత్రం ఇస్తానన్నడంతో మంచి అవకాశం లభించింది. తిరిగి సంప్రదింపులు జరిగేటప్పుడు ముఖ్యమయిన యీ అంశాన్ని విస్మరించరాదు. వాషింగ్‌టన్ నుంచి ప్రసారమయిన కార్యక్రమాలను రిలే చేయడానికిగాని పునః ప్రసారానికిగాని సౌకర్యాలు కలిగించేటప్పుడు కాని భారత దేశ అలీన విధానానికి భంగం కలిగించే ప్రచారానికి అవకాశం లేకుండా చూడవలసిన అవసరం ఎంతో ఉంది.

రిలే చేసే కార్యక్రమాలు వివాదగ్రస్తమయినవి కాకుండా ఉండేటట్లు చూడాలని అమెరికా ప్రభుత్వంచేత ఒప్పించాలి. ఒడంబడికలో పేర్కొనే వాటికి మినహాగా ఇతరవాటికి ఆ కార్యక్రమాలు ఉపయోగించకుండా అమెరికా ప్రభుత్వం కట్టుబాటు చేయవచ్చు.

విద్యాసంస్థలలో సీట్లు కేటాయింపు

కుల, మత జిల్లా ప్రాతిపదికలపై విద్యాసంస్థలలో సీట్లు ప్రత్యేకించడంలో న్యాయంలేదు. ప్రతిభావంతులయిన విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభించకుండా పై పద్ధతి అవరోధంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ పి. వి. జగన్ మోహన్ రెడ్డి ఒక సభలో మాట్లాడుతూ పై అభిప్రాయాలను వెల్లడించారు. విద్యామంత్రిఆయనే కాబట్టి అందుకు సంబంధించిన నిబంధనలను మార్చుచేయడానికి ఆయనచొరవ తీసుకుని సవోయ పడవచ్చు.

రిజర్వేషన్ల పద్ధతి దుష్ఫలితాలప్రభావం అటు పాలక సామర్థ్యంపైనా ప్రసరిస్తున్నది. పాలకవ్యవస్థ సామర్థ్యం ఇటీవలి

(మిగతా 6వ పేజీలో)

గురువులపట్ల మన కర్తవ్యం

నేడు దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహింపబడుతుంది నరిగా ఆరోజే మనరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం కూడా కావడం ఒక పెద్ద విశేషం మనలను ఇంతవాళ్ళను చేసినందుకు జీవితాంతం ఋణపడి ఉన్న మన గురువులపట్ల మన గౌరవం తెలియచేసుకొందాం.

ఉపాధ్యాయుల పట్ల అభిమానం, గౌరవం వ్యక్తం చెయ్యడం ద్వారానూ, ఉపాధ్యాయ సంక్షేమ నిధికి ఉదారంగా విరాళాలు ఇవ్వడం ద్వారా ఉపాధ్యాయులపట్ల మనకుగల విద్యుక్తధర్మం నిర్వర్తించాలని శ్రీమతి రామచంద్రన్ ఈ వ్యాసంలో నొక్కి చెప్పారు.

ప్రపంచంలో అన్ని దేశాలలోనూ అనాదిగా ఉపాధ్యాయుని ఎంతో గౌరవించడం జరిగింది. ముద్రణా యంత్రాలు రాక పూర్వం చదువుకు ధరలకు పుస్తకాలు పంపిణీ అవుతున్న నూతన శకం ప్రారంభం కావడానికి ముందు గురువును ఆ జాతి వారు మహా మేధావిగా పరిగణించడం జరిగింది. మాతా పిత గురుదేవో—అను పెద్దల వాక్కు. దేవుని కంటెముందు స్థానం గురువుది గురుశిష్య సంబంధం ఆ నాడు అంత సన్నిహితంగా అంత ఉదాత్తంగా ఉండేది. పూర్వం గురువు తన శిష్యులకు మార్గదర్శకుడు కావడమే కాదు ఆ దేశాన్ని పాలిస్తున్న రాజుకు సరియైన సలహా ఇవ్వడంద్వారా

డాక్టర్ శ్రీమతి టి. ఎన్. సౌందరమ్ రామచంద్రన్

కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రి

మంత్రి మండళ్లకు మార్గదర్శకుడు కావడం ద్వారా ఆ జాతి లక్ష్యసాధనకు తోడ్పడేవారు. ఆయన శిష్యులు భౌతికంగానూ, ఆధ్యాత్మికంగానూ, విద్యాధ్యయనంలో అయితేనేమి, శీలం పెంపొందించుకోవడంలో అయితేనేమి గురువు వద్దనుంచి అన్ని విషయాలు నేర్చుకొనేవారు.

ఈ నాడు ఆ పరిస్థితి మారింది.గురువు విషయంలో లేదా అయనశిష్యుల విషయంలో పూర్వపు ప్రమాణాలకు ఈ నాడు విలువలేదు. సామూహిక విద్యాభివృద్ధి, ప్రజాస్వామ్య దేశంలో విద్యాధ్యయనం ప్రతి పౌరుని జన్మహక్కుగా అంగీకరించడమూ ఇందుకు ప్రధాన కారణాలు. మానవజాతి చరిత్రలో ఈ మార్పు ఒక గొప్ప సంఘటనే. కాని దీని మూలంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్య అత్యధికంగా పెరిగింది.అందువల్ల గురుశిష్య సంబంధం క్రమంగా సన్నగిల్లింది తన విద్యార్థులపట్ల గురువుకు పూర్వం ఉండే సన్నిహిత సంబంధం అపేక్ష, మరొకవంక విద్యార్థులకు తమ గురువుపట్ల పూర్వంఉండే అభిమానం గౌరవం క్రమంగా తగ్గిపోతున్నాయి. వాస్తవానికి ఈ గురుశిష్య సంబంధం విద్యావ్యాప్తి మూలంగా సన్నగిల్లిపోవనవసరంలేదు. విద్యార్థుల సంఖ్య పెరిగినప్పటికి పూర్వపుగురుశిష్యసంబంధం మళ్ళీ నెలకొనేలా చేస్తే ప్రజాస్వామ్యం సామూహిక విద్యవల్ల మరింత ప్రయోజనం చేకూరుతుంది.

పూర్వపు ఈ గురుశిష్య సంబంధాన్ని పునరుజ్జీవింపచేస్తేనే గాని సరియైన విద్యాలోపనకు, విద్యార్థుల సచ్ఛీల సంపన్నులు కావడానికి అవకాశం ఉండదని ప్రముఖులు ఇటీవల బాగా గుర్తించడం ఎంతో ముదావహం అయితే ఇది విద్యార్థుల తలితండ్రులు ఉపాధ్యాయుని ప్రేమించి గౌరవించినప్పుడు మాత్రమే సమాజం తనంతట తానుగా ఉపాధ్యాయునకు ఉన్నతస్థానం కల్పించినప్పుడు మాత్రమే కార్యరూపం దాలుస్తుంది. ఇక ఉపాధ్యాయులు నిరంతర జ్ఞాన సముపార్జనకే తమ జీవితం అంకితం చేసుకొని విద్యార్థుల సంక్షేమంపట్ల అత్యంత ఆసక్తి కనపరచవలసి ఉన్నది. తత్ఫలితంగా విద్యార్థులే కాదు, వారి తలితండ్రులు వారే కాదు ఆ సమాజం యావత్తు ఉపాధ్యాయునిపట్ల అభిమానం గౌరవం వ్యక్తం చేస్తాయి. ఈ బాధ్యతలను ఇటు ఉపాధ్యాయులు మరొకవంక సంఘం గుర్తిస్తున్నది.

సమాజంలో ఉపాధ్యాయుని హోదా పెంపొందింప చెయ్యాలంటే వారికి కనీస ప్రామాణిక జీవనస్థాయి కల్పించేందుకు కృషిచెయ్యడం అత్యవసరం. విద్యార్థులు దారిద్రుడనుభవించాలని ఎక్కడా లేదు. పూర్వకాలంలో గురువులకు కావలసినదంతా సమాజమే సమకూర్చి పెట్టేది. 20వ శతాబ్దంలోకూడా విద్యార్థుల తలితండ్రులు ఉపాధ్యాయుల సంక్షేమం తమ పవిత్ర ధర్మంగా—విధిగా భావించవలసి ఉన్నది. ఉపాధ్యాయుల హోదా—సంఘంలో వారి గౌరవం కేవలం వారి జీతాలనుబట్టి ఉండదనే విషయం గుర్తించుకోవాలి. విద్యార్థుల తలితండ్రులు ఉపాధ్యాయుని అభిమానించి గౌరవించవలసి ఉన్నది. ఉపాధ్యాయులు తమ విద్యుక్తధర్మాన్ని నిస్వార్థతతో నిర్వర్తిస్తూ విద్యార్థుల సంక్షేమంపట్ల హృదయపూర్వకమైన ఆసక్తి కనపరచవలసి ఉన్నది

ఇదరు ప్రముఖ ఉపాధ్యాయులను— డాక్టర్ రాధాకృష్ణన్, డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఈ ఇద్దరినీ భారత రాష్ట్రపతిగా ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవడం నిజంగా మనఅదృష్టం. కాని ఇదిచాలదు. సంఘంలో ప్రతిఉపాధ్యాయుడూ తానువిధి నుందిచేగౌరవింపబడుతున్నానని అభివృద్ధి చెందుతున్న జాతి గమ్యాన్ని—లక్ష్యాన్ని

(మిగతా 6వ పేజీలో)

జనవాణి

ఓరియంటల్ కాలేజీ అధ్యాపకులకు జరిగిన అన్యాయం

ఆర్యా:

1963 ఏప్రిల్ నుండి ఓరియంటల్ కాలేజీ అధ్యాపకుల వేతనాలను సవరిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన జి. ఓ దేశభాష, శాస్త్రాల అభివృద్ధికే పెద్ద గొడ్డలిపెట్టు, అంతేగాక వెనుకటి సంవత్సరాలనుండి తమకు రాగలవనుకొన్న వేతనాల వ్యత్యాసపు సొమ్ములు కూడా చేతికి దక్కకపోవడం శోచనీయం డిగ్రీ హోల్డర్లు - సైటిల్ హోల్డర్లు వేతనాలలో అన్యాయంగా కల్పించిన వ్యత్యాసం జి. ఓ. లో, తొలగింపకపోగా ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల వ్యత్యాసం (తెలంగాణాలో ఇంతకంటె హెచ్చు వేతనాలు గలవని జి. ఓ. లోనే ఉన్నది.) కూడా మామూలుగానైనాసరిగదంతసమంజసంగా లేదు

ఆర్ట్సు కాలేజీలలో ఎం.ఏ డిగ్రీ లెక్చరర్లకు యు.జి.సి స్కేలు రు 200-500 న్ను, ప్రిన్సిపల్‌కు రు 600 కు పైగాను వేతనాలు లభిస్తూండగా ఓరియంటల్ కాలేజీలలో లెక్చరర్లకు-ప్రిన్సిపాల్‌కు ఒకే వేతనం (రు 180-250)గా ఇప్పుడు నిర్ణయించడం అన్యాయం ఓరియంటల్ సైటిలు గలవారు, ప్రయివేటు అనుబంధ కళాశాలలో ఎం.ఏ డిగ్రీ హోల్డరుతో సమాన వేతనం పొందుతూండగా గవర్నమెంటు కాలేజీలలో మాత్రం వారిని రెండవగ్రేడు లెక్చరర్లుగా ఒకటేగరీ కల్పించి తక్కువవేతనం ఇస్తున్నారు. ఓరియంటల్ కాలేజీలలో విద్య నభ్యసించినవారు సెకండరీ స్కూళ్ళలో ఒకటవ గ్రేడు పండితులయితే వచ్చే వేతనమే (రు 180-250) ఇంతకంటె మెలుగుగా ఉండడంవల్ల ఈ తక్కువ వేతనం కోసం దేశభాష, శాస్త్రాధ్యాపకులు ఈ కళాశాలలకు ఇకముందు ఎలా ఆకర్షింపబడతారో ప్రభుత్వమువారే ఆలోచించాలి.

సెకండరీ స్కూలు హెడ్మాష్టరు వేతనం (రు. 180-250) కంటెకూడా తక్కువగా ఓరియంటల్ కాలేజీ ప్రిన్సిపాల్ వేతనం నిర్ణయించడం మరీ విచిత్రంగావుంది.

ఓరియంటల్ సైటిలుతో లెక్చరర్లుగా వున్న వారిలో కొలుగవంతు వారిని సీనియర్లుగానుతక్కిన వారిని జూనియర్లుగాను విభజించి వేతనాలలో వ్యత్యాసం చూపడం ఎక్కడికక్కడ "విభజించి పాలించు"సూత్రం ఇంకా అమలు జరుపబడుతూనే ఉన్నట్టు తెల్లమవుతుంది.

సెకండరీ స్కూ

వాణిజ్య భూమి

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజిలో పూర్తి స్తబ్ధత: బొంబాయిలో ఉక్కు వాటాల ధర పెరుగుదల

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (పి. టి. ఐ.)

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజిలో నేడు పూర్తిగా వ్యాపారం లేదు. అధికారికంగా స్టాక్ ఎక్స్ఛేంజిపని చేస్తున్నప్పటికీ, కొనుగోలుదారులు వర్తకాలవిషయంలో నూ ఆసక్తి కనుపరచలేదు.

స్టాకుల ముగింపు ధరలు

ఆజంజాహి 69 డి. బి ఆర్. 77 యం. యస్. కె. 1—75 సర్ సిల్క్ 8—95 ఉస్మాన్ షాహి 45 అల్విన్ మెటల్స్ 10 కవ్ స్టోక్స్ 81—85 కెమికల్ ఫార్మ్యూటికల్స్ 21—25 కెమికల్ ఫర్టిలైజర్స్ 10 బయో కెమికల్స్ 4—12 నిజాం సుగర్ 59—10 నిజాగ్ రేడ 10—40 వజీర్ మల్టాన్ 32—40 రోలర్ ఫ్లోర్ 8—31 హైదరాబాద్ పాటరీస్ 11—20 సిర్పూర్ పేపర్ 11—37 తుంగభద్ర 7—12 ఆస్బెస్టాస్ సిమెంట్ 18—75.

నూనె గింజల మార్కెట్

వేరుశెనగనూనె: అక్టోబర్ వాయిదా: వ్యాపారం లేదు.

డిసెంబర్ వాయిదా; ప్రారంభధర 16—68 ముగింపుధర 16—68.

వేరుశెనగ గానుగ విండి: సెప్టెంబర్, అవరికి, వాయిదా వ్యాపారంలేదు.

రెడీధరలు: ఆముదాలు 61 ఆముదం 12—50 వేరుశెనగ 88 వేరుశెనగ నూనె 30—87 వేరుశెనగ గానుగ విండి 28—50.

బొంబాయిలో ఉక్కు వాటాలలో స్వల్పమైన పెరుగుదల

బొంబాయి, సెప్టెంబర్ 4

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో నేడు వ్యాపారం ముగింపు వేళకు ధోరణి స్థిరపడింది. స్పెక్యులేషన్ ప్రోత్సాహంతో కొన్ని వాటాల విలువ స్వల్పంగా పెరిగింది.

ఉక్కువాటాలలో కాశా ఆర్డినరీ 1—50 రూపాయి పెరిగి 144—50 వద్దకేరింది. ఇండియన్ బారన్ 28—68కి పెరిగింది. టెక్స్టైల్స్‌లో బొంబాయి డయింగ్ 60—40 వద్దకింది.

కొమగోలుదారులు ముందుకు రావడంతో సెంచురీ వాటాల విలువ 543కు పెరిగింది.

ప్రస్తుత ఆర్థికవిధానంలో అనుకూలమైన మార్పులు జరగవచ్చే అభిప్రాయానికి, ప్రోత్సాహకరమైన వార్తలు తోడు కావడంతో స్పెక్యులేషన్ పెరిగింది. వ్యాపారం ముగింపువేళకు కొన్ని వాటాలు నిన్నటి ధరలపై లాభాలు ఆర్జించాయి.

స్టాకుల ముగింపు ధరలు

కాశా ఆర్డినరీ 144—50 ఇండియన్ బారన్ 28—68. సెంచురీ 543 బొంబాయి డయింగ్ 60—40 కోహినూర్ 308 స్టాండర్డ్ 727 స్వదేశీ 240 బొంబాయి బర్మా 62—00 నేషనల్ రేయాన్స్ 336 వోల్టాస్ 242—50 కాశా ఇంజనీరింగ్ 257 ప్రీమియర్ కవ్ స్టోక్స్ 148—75 కాశా కెమికల్స్ 16—28 సిందియా స్టీమ్ 11—68 ఆసోసియేటెడ్ సిమెంట్ 146—25 ఇండియన్ కాపర్ 6—00 హింద్ మోటార్స్ 17—08 ప్రీమియర్ ఆటో 99—50.

నూనె గింజల మార్కెట్

బొంబాయి నూనె గింజల మార్కెట్‌లో నేడు స్థిరమైన ధోరణి వ్యక్తమైంది.

5 వేల కాండీల ఆముదాలు, 10వేల కాండీల వేరుశెనగ వ్యాపారం సాగింది.

ఆముదాలు మార్చి వాయిదా 163—25తో ప్రారంభమై 164—37 వరకు ధర పలికింది. వ్యాపారం ముగింపు వేళకు 164 వద్ద స్థిరపడింది. సెప్టెంబర్ వాయిదా 157—50. వేరుశెనగ జనవరి వాయిదా 217 తో ప్రారంభమై 216—87కు స్వల్పంగా తగ్గింది. కాని తరిగి 218—50 వరకు పెరిగింది. వ్యాపారం ముగింపువేళ ధర 218—37 గానుగవిండి జనవరి వాయిదా 381—50. అవిపెగింజలు సెప్టెంబర్ వాయిదా 37—50 మార్చి వాయిదా 37—06. వత్తిగింజల ధర తెలియదు.

కాటన్ మార్కెట్

బొంబాయి కాటన్ వాయిదా మార్కెట్‌లో నేడు ధోరణి నిలకడగా లేదు. స్థిరమైన ధోరణితో వ్యాపారం ప్రారంభమైనదికాని వాతావరణం అనుకూలంగా ఉన్నదనే వార్తలు అందడంతో ధరలు తగ్గుముఖం పట్టాయి అయితే వ్యాపారం ముగింపు వేళకు ధరలు చక్కబడి పెరగతొల్చాయి.

నేడు 12వేల బేళ్ళ వ్యాపారం సాగింది.

మొగలాయి ఉరిల్లా మార్చివాయిదా 705తో ప్రారంభమై 701—75కు తగ్గింది కాని వ్యాపారం ముగింపువేళకు తిరిగి 705కు కోలుకొన్నది.

రెడీకాటన్ మార్కెట్ ధోరణి స్థిరంగా ఉంది

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో స్పెక్యులేషన్

కలకత్తా, సెప్టెంబర్ 4

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో ఇటీవల క్రమంగా పెరుగుతూవచ్చినవాటాలలో నేడు కూడా అదే ధోరణి వ్యక్తమైంది. స్పెక్యులేషన్ ప్రోత్సాహంతో కొన్ని వాటాలు లాభాలు ఆర్జించాయి.

నిన్న వెనుకబడిన ఇండియన్ బారన్స్ వాటాలవిలువ నేడు కొంతవరకు పుంజుకొనింది. వ్యాపారం మధ్యరకంగా సాగింది. మొత్తంమీద ధోరణి స్థిరంగా ఉంది.

ఇండియన్ బారన్స్ 28—58 తో ప్రారంభమై క్రమంగా పెరుగుతూ ఒక దశలో 28-74 వరకింది కాని వ్యాపారం ముగింపువేళకు 28-64 వద్ద స్థిరపడింది.

స్టాకుల ముగింపు ధరలు

సెక్యూరిటీలు: బిహార్ 30—25 డన్‌లప్ రబ్బరు 32—62 గెస్ట్ కీన్ 82—56 హింద్ మోటార్స్ 17 హీరా 1—87 జె. కె. కాటన్ 11—06 ఇండియన్ అల్యూమినియం 35—67 ఇండియన్ కాపర్ 4—81 జైపూర్ ఉద్యోగ్ 10—94 ఇండియన్ బారన్ 28—64 కేశవరామ్ ఇండస్ట్రీస్ 28—69 ఓరియంట్ పేపర్ 34—81 టెక్స్‌టైల్ మెషినరీ 28—85.

బొగ్గు: భారత్ 8—56 న్యూఖీమ్ భూమి 19—25 కరన్‌పురా 15 సౌత్ కరన్‌పురా 8—25 వెస్ట్ బెంగాల్ 9—25.

ఆముము; ఆక్లండ్ 146 చంప్‌దాని 22—75 బ్రివియట్ 22—25 కేల్ డానియన్ 180 ఫోర్ట్ గ్లస్టర్ 269 హుగ్లీ 15 గాంబెస్ 15—62 కెల్సిమర్ల 11—81 న్యూ సెంట్రల్ 12—66 ప్రెసిడెన్సీ 5—44.

ఇంజనీరింగ్: భారత్ బాల్ బేరింగ్ 12—94 బిహార్ మెటల్ 9—56 బ్రిటానియా 9—87 బర్న్ 542 కలకత్తా స్టీల్ 12—87 హింద్ వైర్ 9—75 మార్షల్ 2—62 నేషనల్ బారన్ 4—75.

తేయాకు: దిబ్రుగర్ 30—75 తేజపూర్ 14—81.

అశోక్ 7—56 దాల్మియా 12—31 బెంగాల్ కెమికల్ 94 బ్రిటానియా బిస్కెట్టు 41 కలకత్తా ట్రామ్స్ 11—06 హింద్ అల్యూమినియం 13—06 ఇండియల్ టొబాకో 10—50.

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజిలో అస్థిమిత ధోరణి

మద్రాసు, సెప్టెంబర్ 4

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజిలో నేడు ధోరణి స్థిమితంగా లేదు. వ్యాపారం మధ్యరకంగా సాగింది. దక్కన్ షుగర్స్, కవ్వాలిడేటెడ్ కాఫీ వాటాల విలువ పడిపోగా. అల్యూమినియం ఇండస్ట్రీస్, మధుర వాటాలు లాభాలు ఆర్జించాయి.

దక్కన్ షుగర్స్ వాటాల విలువ 5 రూపాయలు పడి. కవ్వాలిడేటెడ్ కాఫీ 28 రూపాయలు తగ్గింది.

సెక్యూరిటీస్ ప్రోత్సాహంతో మధుర ఒక రూపాయి పెరిగింది. ఉత్తరాది ప్రాంతాల కొనుగోలు దారులు ముందుకు రావడంతో అల్యూమినియం ఇండస్ట్రీస్ 40రూపాయలు పెరిగింది.

ఫార్వర్డు జాబితా ముగింపు ధరలు

దక్కన్ షుగర్స్ 9—90 బ్లూమౌంటెన్స్ 2—60 కొచ్చిన్ మలబార్స్ 5—86 కవ్వాలిడేటెడ్ కాఫీ 18—16 బొటటర్ లాసిహ్యాలి 4—46 పెరియార్ మరమత్తు 8—56 అట్మ్ 132 మధుర 32 సౌత్ ఇండియా సిస్కోస్ 190 టాటా టీ కూమార్ రేయాన్స్ 23—25 అల్యూమినియం ఇండస్ట్రీస్ 17—25 అశోక్ లేలాండ్ 7—25 దాల్మియా సిమెంట్స్ 12—25 ఇండియా సిమెంట్స్ 5—75 మెట్టూరు కెమికల్స్ 13—42.

సెక్యూరిటీలు

బ్యాంకులు: ఇండియన్ బ్యాంకు 156-10 ఇండియన్ ఓవర్ సీస్ 144-60 పంజాబ్ నేషనల్ 19—37.

చక్కెర: ఆంధ్ర 17—36 కాసెర 106 ఇ. ఐ. డి. 36—75 ఇ. సి. పి. 23—90 మైసూరు 47—76.

రబ్బరు: కైలాస్ 6—00 మలబార్ 16—00 రాజగిరి 18—60.

తేయాకు: దేవమోల 24-89 హైలాండ్ 14—35 పార్క్ సైడ్ 26—82 పిరమేడు 30—90.

కాఫీ: కాఫీ లాండ్స్ 14—65 రాజేంద్ర 9—60.

టెక్స్‌టైల్స్: వెంగుళూరు పులవ్ 231 బిహింగ్ చామ్ 264 కోయంబత్తూరు కాటన్ 167 కోయంబత్తూరు వస్త్రోవీవర్ తిరిగి 705కు కోలుకొన్నది.

రెడీకాటన్ మార్కెట్ ధోరణి స్థిరంగా ఉంది

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో స్పెక్యులేషన్

కలకత్తా, సెప్టెంబర్ 4

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో ఇటీవల క్రమంగా పెరుగుతూవచ్చినవాటాలలో నేడు కూడా అదే ధోరణి వ్యక్తమైంది. స్పెక్యులేషన్ ప్రోత్సాహంతో కొన్ని వాటాలు లాభాలు ఆర్జించాయి.

నిన్న వెనుకబడిన ఇండియన్ బారన్స్ వాటాలవిలువ నేడు కొంతవరకు పుంజుకొనింది. వ్యాపారం మధ్యరకంగా సాగింది. మొత్తంమీద ధోరణి స్థిరంగా ఉంది.

ఇండియన్ బారన్స్ 28—58 తో ప్రారంభమై క్రమంగా పెరుగుతూ ఒక దశలో 28-74 వరకింది కాని వ్యాపారం ముగింపువేళకు 28-64 వద్ద స్థిరపడింది.

స్టాకుల ముగింపు ధరలు

సెక్యూరిటీలు: బిహార్ 30—25 డన్‌లప్ రబ్బరు 32—62 గెస్ట్ కీన్ 82—56 హింద్ మోటార్స్ 17 హీరా 1—87 జె. కె. కాటన్ 11—06 ఇండియన్ అల్యూమినియం 35—67 ఇండియన్ కాపర్ 4—81 జైపూర్ ఉద్యోగ్ 10—94 ఇండియన్ బారన్ 28—64 కేశవరామ్ ఇండస్ట్రీస్ 28—69 ఓరియంట్ పేపర్ 34—81 టెక్స్‌టైల్ మెషినరీ 28—85.

బొగ్గు: భారత్ 8—56 న్యూఖీమ్ భూమి 19—25 కరన్‌పురా 15 సౌత్ కరన్‌పురా 8—25 వెస్ట్ బెంగాల్ 9—25.

ఆముము; ఆక్లండ్ 146 చంప్‌దాని 22—75 బ్రివియట్ 22—25 కేల్ డానియన్ 180 ఫోర్ట్ గ్లస్టర్ 269 హుగ్లీ 15 గాంబెస్ 15—62 కెల్సిమర్ల 11—81 న్యూ సెంట్రల్ 12—66 ప్రెసిడెన్సీ 5—44.

ఇంజనీరింగ్: భారత్ బాల్ బేరింగ్ 12—94 బిహార్ మెటల్ 9—56 బ్రిటానియా 9—87 బర్న్ 542 కలకత్తా స్టీల్ 12—87 హింద్ వైర్ 9—75 మార్షల్ 2—62 నేషనల్ బారన్ 4—75.

తేయాకు: దిబ్రుగర్ 30—75 తేజపూర్ 14—81.

అశోక్ 7—56 దాల్మియా 12—31 బెంగాల్ కెమికల్ 94 బ్రిటానియా బిస్కెట్టు 41 కలకత్తా ట్రామ్స్ 11—06 హింద్ అల్యూమినియం 13—06 ఇండియల్ టొబాకో 10—50.

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజిలో అస్థిమిత ధోరణి

మద్రాసు, సెప్టెంబర్ 4

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజిలో నేడు ధోరణి స్థిమితంగా లేదు. వ్యాపారం మధ్యరకంగా సాగింది. దక్కన్ షుగర్స్, కవ్వాలిడేటెడ్ కాఫీ వాటాల విలువ పడిపోగా. అల్యూమినియం ఇండస్ట్రీస్, మధుర వాటాలు లాభాలు ఆర్జించాయి.

దక్కన్ షుగర్స్ వాటాల విలువ 5 రూపాయలు పడి. కవ్వాలిడేటెడ్ కాఫీ 28 రూపాయలు తగ్గింది.

సెక్యూరిటీస్ ప్రోత్సాహంతో మధుర ఒక రూపాయి పెరిగింది. ఉత్తరాది ప్రాంతాల కొనుగోలు దారులు ముందుకు రావడంతో అల్యూమినియం ఇండస్ట్రీస్ 40రూపాయలు పెరిగింది.

ఫార్వర్డు జాబితా ముగింపు ధరలు

దక్కన్ షుగర్స్ 9—90 బ్లూమౌంటెన్స్ 2—60 కొచ్చిన్ మలబార్స్ 5—86 కవ్వాలిడేటెడ్ కాఫీ 18—16 బొటటర్ లాసిహ్యాలి 4—46 పెరియార్ మరమత్తు 8—56 అట్మ్ 132 మధుర 32 సౌత్ ఇండియా సిస్కోస్ 190 టాటా టీ కూమార్ రేయాన్స్ 23—25 అల్యూమినియం ఇండస్ట్రీస్ 17—25 అశోక్ లేలాండ్ 7—25 దాల్మియా సిమెంట్స్ 12—25 ఇండియా సిమెంట్స్ 5—75 మెట్టూరు కెమికల్స్ 13—42.

సెక్యూరిటీలు

బ్యాంకులు: ఇండియన్ బ్యాంకు 156-10 ఇండియన్ ఓవర్ సీస్ 144-60 పంజాబ్ నేషనల్ 19—37.

చక్కెర: ఆంధ్ర 17—36 కాసెర 106 ఇ. ఐ. డి. 36—75 ఇ. సి. పి. 23—90 మైసూరు 47—76.

రబ్బరు: కైలాస్ 6—00 మలబార్ 16—00 రాజగిరి 18—60.

తేయాకు: దేవమోల 24-89 హైలాండ్ 14—35 పార్క్ సైడ్ 26—82 పిరమేడు 30—90.

కాఫీ: కాఫీ లాండ్స్ 14—65 రాజేంద్ర 9—60.

టెక్స్‌టైల్స్: వెంగుళూరు పులవ్ 231 బిహింగ్ చామ్ 264 కోయంబత్తూరు కాటన్ 167 కోయంబత్తూరు వస్త్రోవీవర్

దేశంలో అటవీ సంపద అభివృద్ధి

శ్రీ సాంగ్రియా సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

దేశంలో బంజరుగావున్న భూమిలో కనీసం మూడోవంతైనా అటవీశాఖకు స్వాధీనపరిచి అడవుల అభివృద్ధికి దోహదం చేస్తే దేశంలో మొత్తం భూమివిస్తీర్ణంలో దాదాపు మూడోవంతు అడవులక్రిందికివస్తుంది. దేశం సక్రమమైన అర్థికాభివృద్ధి సాధించాలంటే అడవుల విస్తీర్ణం కనీసం యీ సాయిలో అయినా వుండాలి.

అటవీ విజ్ఞాన పరిశోధనా సంస్థ వన విజ్ఞాన కళాశాలల అధ్యక్షులు శ్రీకె పి. సాంగ్రియా నిన్ననుక్కడి కేంద్రవ్యవసాయ మంత్రిత్వ శాఖకు చెందిన ఇష్టాగోష్ఠి సంప్రతింపుల సంఘం సభ్యులతో మాట్లాడుతూపై విషయం తెలియజేశారు,

దేశంలో భూమిలో 46శాతం వ్యవసాయభూములనీ 24శాతం అడవులనీ 12 శాతం మానవా వాసానికి గనులూ మొదలైనవాటికి వినియోగించబడుతు దని ఆయన తెలియజేశారు. 18 శాతం భూమి ఎందుకూ పనికిరాకుండా వుందనీ ఆ భూమిలో అడవులను పెంచితే దేశ ఆర్థికాభివృద్ధికి దోహదం చేసినట్లే అనికూడా ఆయన అన్నారు.

అక్టోబర్ నెలలో డీన్ రస్క్ బాన్ పర్యటన

వాషింగ్‌టన్, సెప్టెంబర్ 4

అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ అక్టోబర్ 24 నుండి 28 వరకు బాన్‌లో పర్యటించనున్నారు.

గుంటూరు జిల్లాలో 1,22,000 మంది గ్రామ వాలంటీరు దళంలోచేరిక

గుంటూరు, సెప్టెంబర్ 4(ఎ.ఎస్.ఎస్)

గుంటూరు జిల్లాలో జూలై నెల మాసాంతానికి రమారమి 1,22.000 ప్రజలు గ్రామ వాలంటీరు దళంలో చేరారు. వీరిలో 49 000 మందిని ఉత్పత్తి శాఖకు, 30 000 మందిని ప్రజల విద్యా శాఖకు. 30 000 మందిని గ్రామ రక్షణ శాఖకు. 13000 మందిని మహిళాశాఖకు కేటాయించారు.

రక్షణ కార్మిక బ్యాంకులక్రింద వస్తు రూపంలో సేకరించిన పరికరాల విలువ రు 64.271 లు కార్మికుల వద్దనుంచి విరాళాలుగా సేకరించిన నగదురు 14, 141లు బ్యాంకులో డిపాజిటు చేశారు.

గోవాలోని గనుల ఖనిజసంపదల అభివృద్ధి పథకాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

గోవాలోని గనులపరిశ్రమను పటిష్టం చేయడానికి ప్రభుత్వం ఇంతవరకు తీసుకున్న ఇకముందు తీసుకోబోతున్న చర్యలను నేడులోక్ సభలో గనులు ఇంధనాలశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ బొద్దా తిమ్మయ్య వివరీకరించారు.

శాస్త్రోక్త పద్ధతిని గనుల పరిశ్రమను క్రమబద్ధం చేయడానికి 1957వ సంవత్సరపు గనులను ఖనిజాలను క్రమబద్ధంచేసే శాసనాన్ని గోవా. డామన్, దయ్యూలకు వర్తింపచేయడానికి అక్కడి ప్రభుత్వం యోచిస్తున్నదని శ్రీ భగవత్ ఝా ఆజాద్ అడిగినప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.

గోవా,పోర్చుగీస్ ప్రాంతంలో ఒక ఉక్కు కర్మాగారాన్ని స్థాపించడానికి గల అవకాశాలను పరిశీలించడం జరుగుతున్నదనీ గోవాలో ఒక లక్ష మెట్రిక్ టన్నుల దుళ్ళ ఇనుమును ఉత్పత్తి చేసే కర్మాగారాన్ని నెలకొల్పడానికి వి ఎస్ డె:పోకం పెనీవారి ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందని శ్రీ తిమ్మయ్య వెల్లడి చేశారు

ఆంధ్ర వాలీబాల్ ఎసోసిఏషన్ నూతన కార్యవర్గం

గుంటూరు, సెప్టెంబర్ 4 (ఎ.ఎస్.ఎస్)

ఆంధ్రవాలీబాల్ ఎసోసిఏషన్ వార్షిక వర్తసాభ్యసమావేశం శ్రీఎన్ శ్రీహరిరావు అధ్యక్షతక్రింద గుంటూరు రిక్రియేషన్ క్లబ్‌లో జరిగింది.

ఈ దిగువపేర్కొనబడిన వారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు: ప్రేటన్ శ్రీఎస్. ఆర్. వై శివరామప్రసాద్ అధ్యక్షులు శ్రీజె.వై నారాయణ వైస్ చైర్మన్ శ్రీయుతులు జి.రామస్వామి రెడ్డి సి.హెచ్.హనుమయ్య వై అబద్ధయ్య ఎం.శ్రీహరిరావు జి.గంగాధరరెడ్డి వై. అంకినీడుప్రసాద్. ఎ. సూర్యనారాయణ ఎస్. దుర్గాప్రసాద్. జి. లక్ష్మణస్వామి ఉపాధ్యక్షులు వై వి. కృష్ణారావునాయుడు కార్యదర్శి జి.సి బాబూరావు సంయుక్త కార్యదర్శి బి. నారాయణసింగ్ కోశాధికారి టి.రత్నయ్య

నిర్బంధ పొదుపు పథకాన్ని వ్యతిరేకిస్తూ ప్రదర్శనలు నిరసన సభలు

గ్వాలియర్, సెప్టెంబర్ 4 (యు.ఎన్.ఐ)

కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిన్న అక్కడ ప్రజలు, రైతులు, కార్మికులు ప్రదర్శనలు జరిపారు.

పన్నుల హెచ్చింపును, నిర్బంధ పొదుపు పథకాన్ని వ్యతిరేకిస్తూ, నిరసన సభలు జరిపారు. బ్యాంకులను, చముదు పరిశ్రమను జాతీయం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో భూములులేని రైతులకు భూములనివ్వాలని కోరుతూ కొందరు రైతులు కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రదర్శనలు జరిపారు.

చైనా ఆరోపణకు ప్రభుత్వ సమాధానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

గత జూన్ మాసంలో కాశ్మీరులోని ప్రాంతంలోకి భారత సైనికులు ప్రవేశించారని చైనా ప్రభుత్వం తెలిపిన ఆక్షేపణను ఖండిస్తూ భారత ప్రభుత్వం సమాధానం పంపినట్టు తెలుస్తున్నది.

కాఫీ ఎస్టేట్లు భీమా కార్పొరేషన్ కుఅమ్మకం వల్ల లాభాలు

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 (యు. ఎన్. ఐ)

పార్లమెంటు ఆమోదించిన పెట్టుబడి విధానానికి అనుగుణంగానే దక్షిణ భారతంలోని రెండు కేయాకు కాఫీ ఎస్టేట్ల వాటాలను జీవిత భీమా కార్పొరేషన్ అమ్మినదనీ, ఈ అమ్మకంవల్ల జీవితభీమా కార్పొరేషన్‌కు లాభాలు తేకూరాయనీ ఆర్థిక ఉపమంత్రి శ్రీ బి ఆర్. భగత్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

శ్రీ ఎ. యం తెలిక్ అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ భగత్ పై విధంగా ప్రకటించారు.

ఈ అమ్మకం గురించి వాటాదార్లకు జీవితభీమా కార్పొరేషన్ తెలపవలసిన అవసరం లేదని ఆయన అన్నారు.

వాటా ఒక్కింటికి రు 5—15 నయాపైసల చొప్పున ఓటరీలాన్ వాలీఎస్టేట్ కు చెందిన 76 488 ఆర్డినరీ షేర్లను కొనుగోలు చేయడానికి గత సంవత్సరం సెప్టెంబర్ 25 వ తేదీన బొంబాయి బ్రోకర్ ఒకరు సంసిద్ధత ప్రకటించారు పెట్టుబడి కమిటీ సలహాలపై జీవితభీమా కార్పొరేషన్ వానిని ఆమోదించింది

వాటా ఒక్కింటికి ఆరు రూపాయల చొప్పున కిల్ కోటగిరి తేయాకు, కాఫీ ఎస్టేట్ కుచెందిన 66,600 షేర్లను కొనుగోలు చేయడానికి గత ఏప్రిల్ ఒకటవ తేదీన కలకత్తా బ్రోకరు ఒకరు సంసిద్ధత ప్రకటించారు. ఈ విషయంపై వేర సారాలు జరిగిన మీదట వాటా ఒక్కింటికి రు 6-40 నయాపైసల చొప్పున 66 వేల షేర్లను అమ్మడం జరిగింది.

ఓటరీలాన్ ఎస్టేట్ షేర్లను నలుగురు ఉత్తర హిందూస్తానీయులు కొనుగోలు చేశారని శ్రీ భగత్ తెలిపారు. వాటా ఒక్కింటికి రు 5—15 నయాపైసల చొప్పున మొత్తం కొనుగోలు చేయడానికిఆలోచరుసంసిద్ధతప్రకటించారు

క్రైస్తవుల వివాహాల చట్టం సవరణ

నివేదిక సమర్పణకు వ్యవధి పొడిగింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4 (పి. టి. ఐ)

క్రైస్తవుల వివాహాలకు వారి పై వారిక నియమాలకు సంబంధించిన చట్టాన్ని సవరిస్తూ చట్టబద్ధం చేయడానికి ఒక సంయుక్త కమిటి రూపొందించిన నివేదికను లోక్ సభలో ప్రవేశ పెట్టడానికి వచ్చే సమావేశం ఆఖరు రోజునకు మార్చడానికి క్లుప్తంగా చర్చ జరిగిన పిమ్మట లోక్ సభ అంగీకరించింది

ఈ నివేదిక సమర్పణకు ఎందుకు ఆలస్యం జరుగుతున్నదో తెలియజేయాలని స్వతంత్ర సభ్యుడు శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ మరికొందరు ప్రశ్నించిన సభ్యులుకోరారు.

అనేక కారణాల వలన ఈ ఆలస్యం జరిగిందని సంయుక్త కమిటి చైర్ మన్ శ్రీమతి రేణుచక్రవర్తి చెప్పారు. మొదటి ఈ జాయింట్ సెలెక్ట్ కమిటీ చైర్మన్ మరణించడం వల్ల, ఆ తరువాత దేశంలో అత్యవసర పరిస్థితి రావడంవల్ల ఈ ఆలస్యం జరిగిందన్నారు, ఇప్పుడు ఈ కమిటీకి శ్రీమతి రేణు చక్రవర్తి చైర్మన్ ఇంతవరకు అనేక మందిని విచారించి వారి వాంఙ్మూలాలు సేకరించడం జరిగిందనీ అయితే మహిళలెవ్వరూ ముందుకు వచ్చి వాంఙ్మూలం ఇవ్వడం జరగలేదని ఆమె అన్నారు. ఇప్పటికైనా మహిళలెవరైనా ముందుకువచ్చి తాము చెప్పదలచుకున్నది. చెప్పినట్లయితే వాటిని కూడా పరిశీలించడం జరుగుతుందని ఆమె చెప్పారు.

ఈ బిల్లు మైనారిటీ వర్గాల వారికి సంబంధించింది. కనుక త్వరపడి నిర్ణయాలను చేయరాదని కమిటీలోని క్రిస్టియన్ సభ్యులు అభిప్రాయ పడుతున్నారని. సాధ్యమైనంత త్వరలోనే పరిశీలన పూర్తి చేసి నివేదిక సమర్పించ బడగలదనీ కూడా ఆమె అన్నారు.

భారతదేశంలోలెబనాన్ రచయితల పర్యటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

ఇద్దరు లెబనాన్ రచయితలు పొయట్ జోసాయిర్, శ్రీ సలా అనిల్‌లు భారత సాంస్కృతిక సంబంధాల సమితి ఆహ్వానంమేరకు 1968 సెప్టెంబర్, అక్టోబర్ నెలలలో దాదాపు వారు నాలాపాటు భారతదేశంలో పర్యటన జరుపుతారు.

వారు యీనెలలో తెలిసిన వైపూటి మంటి న్యూఢిల్లీ చేరుకుంటారు.

వారు అలీఘర్, ఆగ్రా, లక్నో, బెనారస్, కలకత్తా, మద్రాసు, బెంగుళూరు, హైదరాబాదు, బొంబాయి, జయపూర్ నగరాలు సందర్శిస్తారు. ఆ నగరాలలోని ప్రముఖ రచయితలనూ, కళాకారులనూ కలుసుకుంటారు.

ఢిల్లీలో వారు కేంద్ర శాస్త్ర పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల శాఖా మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్‌ను కలుసుకుంటారు.

స్వర్ణకారుల పునరావాసానికి కేంద్రం ఆర్థిక సహాయం

9రాష్ట్రాలకు175లక్షలుమంజూరుచేసినట్టు రాజ్యసభలో టి. టి. కె. ప్రకటన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 4 (పి టి. ఐ)

స్వర్ణకారులకు పునరావాసం కల్పించడానికై తొమ్మిది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు 1 74 96,000 రూపాయల రుణాలు మంజూరు చేసిందని నేడు రాజ్యసభలో ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి శ్రీ దేవకీనంద నారాయణ్‌కు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో తెలియ చేసారు.

ఆంధ్రప్రదేశ్‌కు ఈ మొత్తంలో 20 లక్షలు కేటాయించారు.

ఇతర రాష్ట్రాలన్నిటికి చెగుజరాత్‌కు ఎక్కువ మొత్తం—70 లక్షలు-మంజూరు చేసారు.

ఆంధ్రప్రదేశ్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెరి 20 లక్షలు. మధ్యప్రదేశ్, మైసూరు రాష్ట్రాలకు చెరి 15 లక్షలు కేరళ, పంజాబ్‌లకు చెరి 10 లక్షలు అస్సామ్‌కు 7 లక్షల 50 వేలు. మద్రాసుకు 7 లక్షల 48 వేలు కేటాయించినట్టు ఆర్థికమంత్రి పేర్కొన్నారు

ఇంతవరకు ఏ రాష్ట్రానికి కూడా గ్రాంటు ఇవ్వలేదని శ్రీ టి. టి. కె చెప్పారు

నేఫా పరాజయాలపై నివేదిక

ఈ నెల 7 న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

నేఫా పరాజయాలపై నివేదికను కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యక్రమం ఈ నెల 7 వ తేదీన్నుంది.

లండన్‌లో బంగారం ధరలలో పతనం

లండన్, సెప్టెంబర్ 4

లండన్‌లో బంగారం ధర నేడు 1 1/3 పెన్నీలు పడి పోయింది.

మహారాష్ట్రలో కార్డు పద్ధతిపై చక్కెర పంపిణీ

బొంబాయి, సెప్టెంబరు 4 (పి.టి.ఐ.)

గత మేనెలలో మహారాష్ట్రకు నెలసరి 40 వేలటన్నుల చక్కెర కావలసి ఉండగా 30 వేల టన్నుల చక్కెరను కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినప్పుడు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి చక్కెర కొరతగా ఉన్నట్లు ఫిర్యాదులు వచ్చాయని సరఫరా శాఖ మంత్రి శ్రీ హోమీత లేయార్ ఖాన్ నేడు మహారాష్ట్ర శాసన సభలో వెల్లడి చేశారు

రాష్ట్రమంతటా అందరికి సమానంగా అభించే విధంగా చక్కెర పంపిణీ జరుగుతున్నట్లు శ్రీ యస్. యమ్. ఖాకరే (కాంగ్రెసు) అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు.

పట్టణాలలో వినియోగదార్లకు కార్డు పద్ధతిపై నెల నెల ధరకు చక్కెర పంపిణీ చేయబడుతున్నదనీ ఇదే పద్ధతిని పల్లెలలో కూడా క్రమేణా ప్రవేశపెట్టడంజరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలోను చక్కెరను పంపిణీ చేసే నిమిత్తం ప్రత్యేక దుకాణాలను ప్రారంభించవలసిందిగా పంచాయతీలను కోరడం జరిగిందని కూడా ఆయన అన్నారు.

ఈలోగా కేంద్ర ప్రభుత్వం చేసిన సూచనపై రాష్ట్రంలో చక్కెర ఉత్పత్తి సాధ్యాసాధ్యాలపై 22 వేల టన్నులకు మండి 6 లక్షల 50 వేల టన్నులకు ఏ విధంగా పెంచబడగలదో ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన తెలియ చేశారు.

విశ్వవిద్యాలయ విద్యకు పాఠ్యగ్రంథాలు

ప్రచురణలో ప్రభుత్వ సహాయానికి కేంద్ర పథకం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

విశ్వవిద్యాలయ విద్యకు భారతీయ గ్రంథకర్తలు రచించిన పాఠ్యగ్రంథాల ప్రచురణలో సహాయపడేందుకు కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ఒక పథకాన్ని రూపొందించింది.

భారతీయ గ్రంథకర్తలు రచించిన పామాణిక విద్యా గ్రంథాలను ప్రతిభావంతుల సంఘం పరిశీలన క్రింద తక్కువ ధరతో పునఃప్రచురణకు సహాయపడడమే ఈ పథకం ఉద్దేశ్యం. ఆ పాఠ్యగ్రంథాలు తక్కువ ధరకు లభింపజేసే నిమిత్తం కేంద్ర విద్యా మంత్రిత

విద్యార్థి సంఘాలు విజ్ఞాన కేంద్రాలు

నల్లగొండ విద్యార్థి సంఘం ప్రారంభోత్సవ సభలో శ్రీ పి. వి. నరసింహారావు ఉద్ఘాటన

నల్లగొండ, సెప్టెంబర్ 4 (ఎ.ఎన్.ఎస్.)

నల్లగొండ జాగర్లమూడి కాలేజి విద్యార్థి సంఘానికి సెప్టెంబర్ 3వ తేదీన రాష్ట్ర న్యాయ సమాచార శాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభోత్సవం చేసారు.

నల్లగొండ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు.

విద్యార్థులు ప్యాసుమార్కులు సంపాయించే ఉద్దేశ్యంతోనే చదవకూడదనీ, ప్రపంచాన్ని ధైర్యంగా ఎదుర్కొనేందుకు పూర్తిగా విజ్ఞానం సంపాయించేటట్లు చదవాలనీ శ్రీ పి. వి. నరసింహారావు తమ ప్రారంభోపన్యాసంలో ఉద్ఘాటించారు.

విద్యార్థి సంఘాన్ని ప్రస్తావించి విద్యార్థి సంఘం విజ్ఞానానికి కేంద్రంగా ఉండాలనీ, వారు కొన్ని కార్యక్రమాలను ప్రారంభించి విజయవంతంగా పూర్తి చేయవచ్చనీ శ్రీ నరసింహారావు ఉద్ఘాటించారు.

విద్యార్థి సంఘం ఎన్నికలు విద్యార్థులు ప్రజాస్వామ్యంలో శిక్షణ పొందాలి గనుక విద్యార్థులు ఎన్నికల్లో న్యాయ మార్గంలో పాల్గొనాలని శ్రీ నరసింహారావు విజ్ఞప్తి చేసారు.

నైజాం దురాక్రమణను ఎదుర్కొనటానికి క్రమశిక్షణ ఉండాలని శ్రీ నరసింహారావు ఉద్ఘాటించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వంశపర్య ప్రణాళికల ద్వారా జీవిత స్థాయిని పెంచాలని మనం కృషిచేస్తున్నామని శ్రీ నరసింహారావు తెలియజేసారు. ఈ ప్రణాళికలు దేశ ఆర్థిక అభివృద్ధికే గాక, రక్షణకృషికి కూడా దోహదిస్తాయన్నారు. అన్ని సమస్యలను ప్రతిభావంతంగా ఎదుర్కొనాలని శ్రీ నరసింహారావు ఉద్ఘాటించారు.

మొదట్లో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. పి. అస్తాబా మంత్రికి స్వాగతం చెబుతూ కళాశాల కార్యక్రమాలను సంక్షిప్తంగా వివరించారు. కళాశాలలో చోటు చాలనందున రెండు షిఫ్టులుగా కళాశాల నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేసి, మొదటిలంకను నిర్మాణానికి డబ్బు మంజూరు చేయవలసిందిగా మంత్రిని విజ్ఞప్తి చేసారు.

విద్యార్థిసంఘం కార్యదర్శి శ్రీ కె. మధుసూధనరావు కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థిసంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. భగవత్ రెడ్డి వందన సమర్పణ చేసారు.

ఈ క్రిందివారు విద్యార్థి సంఘానికి ఎన్నికయ్యారు: శ్రీయుతులు ఎం. భగవత్ రెడ్డి అధ్యక్షుడు; ఎం. భగవాన్ రెడ్డి ఉపాధ్యక్షుడు; కె. మధుసూధనరావు, కార్యదర్శి; జి. వెంకటరెడ్డి సహాయ కార్యదర్శి.

యర్రంపల్లి సహకార సంఘాధ్యక్షునిపై కేసు కొట్టివేత

(ఆంధ్రభూమి విలేఖరి)

ఏలూరు, సెప్టెంబర్ 4

యర్రంపల్లి సహకార మల్టి పర్పస్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ కృష్ణా రెడ్డి, కాలవాయగూడెం సొసైటీ అధ్యక్షుడు శ్రీ రావర్ల వెంకటాద్రి, భోగోలు సొసైటీ అధ్యక్షుడు శ్రీ శ్రీనివాసరావు, ఏలూరు సహకార మార్కెటింగు సొసైటీ తరపున ఎరువులు అమ్మి, ఆసొమ్ము తిరిగి ఏలూరు మార్కెటింగు సొసైటీకి కట్టలేదని పేర్కొంటూ ఏలూరు ముసబల్ మేజిస్ట్రేటు కోర్టులో ఏలూరు మార్కెటింగు ఫెడరేషన్ కేసు దాఖలు చేసింది.

మూడు కేసులు విచారించి, ముగ్గురిని నిర్దోషులని వదిలివేస్తూ ముసబల్ మేజిస్ట్రేటు శ్రీ డి. జగన్నాథరావు తీర్పు చెప్పారు.

శ్రీ యన్. రామానుజాచారి ముద్దాయిల తరపున మార్కెటింగ్ ఫెడరేషన్ స్థానిక వకీలు శ్రీ ఎం. వి. శివరామశాస్త్రి వాదించారు.

రెండు హత్యకేసులలో ముద్దాయిలు నిర్దోషులని తీర్పు

నిజామాబాదు, సెప్టెంబర్ 4 (స్వ వి)

కొవ్వాళ్ళక్రితం పారంగపూర్ లో నవతకొడుకును చంపిందని అరెస్టు చేయబడ్డ లంబాడీ స్త్రీ రుక్మిపై హత్యాపరాధం రుజువు కాలేదని, రుక్మి నిర్దోషిగని జిల్లా సెషన్సుజడ్జి తీర్పునిచ్చారు.

ముస్కుంట గ్రామంలో భార్యను హత్యచేసి, జాగీరయా అను పరోక్షలంబాడీను చంపప్రయత్నించాడని నిరోపించిన లక్ష్మి పతిలంబాడీపైకూడా భార్యహత్యా నేరం రుజువు కాలేదు గనుక జాగీరయాను కొట్టగాయపరచినందుకు మాత్రం అతనికి 10 సంవత్సరాల కఠిన శిక్షను [illegible] తెలంగాణ సెషన్సుజడ్జి తీర్పునిచ్చారు.

ప్రాసిక్యూషన్ తరపున ప్రభుత్వ ప్లీడర్ నిందితుల తరపున శ్రీ షకీల్ అహమద్ బేగ్, అడ్వకేటు వాదించారు.

మహారాష్ట్ర మంత్రివర్గంలో మార్పులు సంభవం

బొంబాయి, సెప్టెంబరు 4 (పి. టి. ఐ.)

కామరాజు పథకం ప్రకారం రాష్ట్ర మంత్రి వర్గంలో కొన్ని మార్పులు జరగవచ్చని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ కాంగ్రెసు శాసనసభ్యులకు తెలియజేసారని వార్తలు వచ్చాయి.

కాంగ్రెస్ సంస్థ కార్యక్రమాలు నిర్వహించేందుకు మంత్రివర్గంనుండి వెళ్లిపోతున్న కొంతమంది మంత్రులు, ఉపమంత్రుల స్థానంలో మరికొంత మందిని నియమించే అవకాశం లేదని శ్రీ కన్నంవార్ చెప్పారు.

నేటి మధ్యాహ్న కాంగ్రెస్ పార్టీ సమావేశానికి హాజరయిన మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వినాయకరావు పాటిల్ కామరాజ్ పథకం కాంగ్రెస్ సంస్థను పునరుజ్జీవనం చేస్తుందని అభివర్ణించారు.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెకు చెందిన శ్రీ బి. ఎ. అంజీ ప్రసంగిస్తూ రాష్ట్రంలో ఉన్న రెండు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల విధానాలలో మార్పులు లేవన్నారు. రెండు పార్టీలు కాంగ్రెస్ సంస్థను బలపరిచేందుకు కృషి చేస్తాయని ఆయన ఉద్ఘాటించారు.

జీతాలు అందని టీచర్లు

నిడుబ్రోలు, సెప్టెంబర్ 4

రాష్ట్ర సాంఘికసేవా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పాఠశాలలలో అంతిమ పరీక్షలో ఉత్తీర్ణులైన 31 మంది సైనికశాఖ నర్సింగ్ ఆఫీసర్లలో అర్హత కార్యక్రమాన్నిబట్టి ప్రభుత్వ ద్వితీయ స్థానాలు సంపాదించిన లెఫ్టినెంట్ కుమారి ఎ. బోసెఫ్ (ఢిల్లీ సైనిక శాఖ ఆసుపత్రి), కు. రజతవతకం, లేఫ్టినెంట్ కుమారి ఎస్. ఎ. ఉషా (అంబాలా సైనికశాఖ ఆసుపత్రి)కు కంచు పతకం బహూకరించారు.

ఈ పతకాల ప్రధానోత్సవానికి ఇతర ప్రముఖులతోపాటు సైనిక, నౌకా, వైమానిక వైద్యశాఖల డైరెక్టర్లు కూడా హాజరయ్యారు.

బాధ్యతలను గుర్తిస్తేనే దేశాభివృద్ధి సాధ్యం

గుంటూరు హిందూకళాశాల అధ్యాపకుని ఉద్బోధ

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు, సెప్టెంబర్ 3

సమాజంపట్ల, పరిశ్రమల పట్ల తమకు గల బాధ్యతలను తమ లేబర్ యూనియన్ సభ్యులపట్ల గల బాధ్యతలను [illegible] గుర్తించి, వానిని స్వీకరించాలని, లేకపోతే, సమాజంలో అస్థిరత, అశాంతి ఏర్పడగలవనీ, అశాంతి ఉన్నప్పుడు, దేశం ఏ రంగంలోనూ అభివృద్ధిని, అభ్యుదయాన్ని సాధించలేదనీ హిందూ కాలేజి ఆర్థిక శాస్త్రోపన్యాసకులు, అమెరికన్ శ్రీ ఎ. వెంకటేశ్వర్లు కల్చరల్ సెంటర్ లో ఉపన్యసిస్తూ అన్నారు.

వేస్టన్ లోకోకో కంపెనీ పర్సనల్ ఆఫీసర్ శ్రీ సంపత్ సభాధ్యక్షతవహించారు సెంటర్ డైరెక్టర్ శ్రీ జవార్ధనం స్వాగతవచనాలు పల్కుతూ, అమెరికాలో సెప్టెంబర్ 1వ తేదీ సోమవారం కాడు కార్మికదినోత్సవం జరుగుతుందనీ, ఆ దృష్ట్యా ఈ అమెరికన్ సాంస్కృతిక కేంద్రంలో ఈ దినోత్సవం జరుపబడుతున్నదనీ అన్నారు.

కార్మికుల, నిర్వాహకుల మధ్య సన్నిహిత సంబంధాలంటూ ఉంటేతప్ప, ఏ పరిశ్రమ వైకి రాదనీ, దేశంలో అభివృద్ధి జరుగదనీ సభాధ్యక్షులు అన్నారు.

శ్రీ ఎ. వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ, నేటి సమాజంలో ప్రజాస్వామ్య శక్తులు పటిష్ఠం కావాలనీ, అందుకు అన్ని తరగతుల వ్యక్తులు సహకరించాలనీ, కార్మిక సంఘాలు ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయగలిగినపుడు మాత్రమే వాని ఉనికి హర్షదాయకమవుతుందనీ, అమెరికావంటి దేశాలలో కార్మిక సంఘాలు ప్రజాస్వామ్య విధానాలకు కట్టుబడి, సమాజంపట్ల గల బాధ్యతలను గుర్తించి వ్యవహరిస్తూ, అధికోత్పత్తికి కృషి చేస్తున్నవనీ, భారతదేశంలోని కార్మికసంఘాలు ఆ స్థాయికి రావాలంటే ఇంకా కొన్ని సంవత్సరాలు పడుతుందనీ అన్నారు.

కార్మికులు బలహీనులగుటచే, వారిని అంకా దోపిడీ చేయటంగమక కొనసాగించినట్లయితే, సమాజంలో దరిద్రులు ఇంకా దరిద్రులవుతారనీ, ధనాఢ్యులు ఇంకా ధనాఢ్యులు కాగల ప్రమాదమున్నదనీ, ఈ పరిస్థితిలో సమాజంలోనూ, దేశంలోనూ, అస్థిమిత వాతావరణం, అసంతృప్తి, ఆర్థిక అసమానత్వం ఏర్పడి, అసలుకే ప్రమాదం రాగలదనీ, కనుక ఈ సత్యావగాహనదృష్ట్యా, రాను రాను కార్మికవంశాల కోర్కెలను యజమానులు గుర్తించటం, వానిని కొంతవరకు నెరవేర్చటం జరుగుతున్నదనీ, ఆ పరిస్థితి శుభావహమైనదనీ సంతోషకరమైనదనీ ఉపన్యాసకులన్నారు.

ఆయన ఇంకను అనేకాంశాలమీద ఉపన్యసించారు.

సాహిత్యానికి సాంఘిక ప్రయోజనాన్ని సమకూర్చిన మహనీయుడు

మహాకవి గురజాడకు ఖమ్మం సభలో ప్రముఖుల జోహార్లు

(ఆంధ్రభూమి విలేఖరి)

ఖమ్మం, సెప్టెంబర్ 4

యుగ పురుషుడు శ్రీ గురజాడ, తెలుగు సాహిత్యాన్ని గ్రాంథిక భాషా బంధనాల నుండి విడిపించి సామాన్య జనుల చేరువకు తీసుకొని రావడమే కాదు, నాటి ఆంధ్రదేశ సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా అత్యంత ప్రయోజనకరమైన, స్థిరంగా నిలువగలిగిన రచనలు కావించారు. ఆరోజులలో ఇది ఏమంత సులువయిన విషయంకాదు- అని మహాకవి గురజాడ ప్రత్యేక సంచిక ఆవిష్కరణోత్సవ సభలో సంచికను ఆవిష్కరిస్తూ సాహిత్యాచార్య శ్రీ పిల్లలమర్రి వేంకటహనుమంతరావు పేర్కొన్నారు. స్థానిక వర్తక సంఘ భవనంలో జరిగిన ఈ సభకు జిల్లా కలెక్టర్ శ్రీ అసదుల్లా సయీద్ అధ్యక్షత వహించారు.

శ్రీ హనుమంతరావు తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ యింకా యిలా అన్నారు: గ్రాంథిక భాష, వ్యావహారిక భాషా ఉద్యమాలు ఉధృతంగా ఉన్న కాలంలోనే సామాన్య తెలుగు ప్రజలకు భాషను సాన్నిహిత్యం చేయ సంకల్పించిన గిడుగు వారు సాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి కడకణం కట్టుకొన్న వీరేశలింగం ప్రభృతులకు బాసటగా, గురజాడ మాతృ ఛందస్సును కూర్చుకొని హాస్య కరుణ రసాత్మకమైన కావ్యాలు వ్రాశారు. కవి ఉపదేష్టనవీ, జీర్ణమవులు, నిత్యచైతన్యంకలిగిన వారు మాత్రమే ప్రజలను మేల్కొల్పగలరనీ, మహాకవి గురజాడ "దేశభక్తి" గేయం ముత్యాలసరాలలోని అణిముత్యమని అభివర్ణిస్తూ కార్యవాదిగా, క్రాంతదర్శిగా ఆయన సాగించిన కృషి మహోత్తమమైనదనీ అన్నారు.

ఇంకా యిప్పటికి గ్రాంథిక, వ్యావహారిక భాషా వాదాలున్నాయనీ, విశ్వవిద్యాలయాలలో తెలుగు వ్యావహారిక భాషను ప్రవేశపెట్టడం సముచితమేనని అయితే సాహిత్య విద్యార్థులకు భాషాక్రమ పరిణామాన్ననుసరించి పాఠ్యగ్రంథాలలో ప్రాచీన కావ్యపాఠ్యాంశాలతోపాటు ఆయా దశలలో వర్ధిల్లిన భాషాంశాలనుగూడా ప్రవేశపెట్టి బోధించాలనీ; ఒక ప్రణాళిక ప్రకారం వ్యావహారిక భాషకుకూడా స్థానం కల్పించినట్లవుతుందనీ, భాషను అభ్యసించడానికి వ్యాకరణం ముఖ్యావసరమనీ, లేనట్లయితే సంస్కారపూరితమైన భాషాస్వరూపం మనకు గోచరించదనీ వ్యావహారిక భాషకు యింతవరకు ఒక సమగ్ర వ్యాకరణ స్వరూపం ఏర్పడివట్లులేదనీ, అయితేప్పటికి వ్యావహారిక భాష గణనీయమైన అభివృద్ధి సాధించినదనీ అన్నారు.

మారుతున్న ఆయా సామాజిక పరిస్థితి విలువలనుబట్టి భాషగతి కూడా మారక తప్పదు. నన్నయభాట కవితా పద్ధతి నుంచి నన్నకవుల వరకూ ఆయా దశలలో సాహిత్య స్వరూపం మారుతూ వస్తున్నది. వ్యావహారిక భాషా స్వరూపం కైవకవులుబాటి నుండే మనకు స్పష్టంగా గోచరిస్తున్నది అయితే అది గద్యరూపంలో కాక పద్యం, చంపువు, దీర్ఘకావ్య ఆదిగాగల ప్రక్రియలలో రూపాంతరం చెందింది. మహాకవి గురజాడ ఈ క్రమపరిణామాన్ని కూలంకషంగా గమనించే క్రాంతదర్శియై భావికుల మహోన్నతాన్ని గుర్తించి ఆనాటి సాంఘికాచారాలనూ పరిస్థితులనూ గమనించి గిడుగువారి భాషోద్యమానికి సమగ్రమైన స్వరూపాన్నిచ్చి జగద్విఖ్యాతమైన మహోన్నతకావ్యాన్ని అందించాడు-అని పేర్కొంటూ తాము ఆవిష్కరించిన గురజాడ సంచికను సమీక్షిస్తూ, రచయితలను ప్రశంసించారు.

సభాప్రారంభానికి ముందు శ్రీ యర్రం విశ్వనాథం కొలిపాక స్వాగతం చెప్పారు ప్రముఖ ఉర్దూ కవి శ్రీ సికందర్ మొహినీన్ తాము ఉర్దూలో అనువదించిన గురజాడ "దేశభక్తి" గీతాన్ని వినిపించారు.

శ్రీ పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు శ్రీ హనుమంతరావును వారి సాహిత్యకృషిని కొనియాడుతూ వరిచయం చేశారు.

డాక్టర్ రాధాకృష్ణమూర్తి ఉత్సవ సంచిక నిర్వహణను సమీక్షిస్తూ సంచిక ప్రచురణలో ప్రత్యక్షంగాను, పరోక్షంగా తోడ్పడిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ హిరాలాల్ మోరియా మాట్లాడుతూ రష్యాలో టాల్ స్టాయ్, బెంగాల్ లో రవీంద్రుడు, తెలుగు దేశంలో గురజాడ పరకాలంలో విప్లవాత్మకమైన రచనలు చేశారని దేశాభ్యుదయాన్ని కాంక్షించి రచనలు సాగించిన వీరికి జోహార్లు చెపుతూ, ఆంధ్రదేశంలో యిప్పుడు కొంతమంది గురజాడనుగూర్చి "కవా అకవా" అని చర్చలు చేయడం దురదృష్టమనీ అన్నారు.

శ్రీ కవిరాజమూర్తి, శ్రీ యం. వీరభద్రమూర్తి, కుమారి యం. హేమలత మహాకవి సాహిత్యోద్యమ విశిష్ట స్వరూపాలను గూర్చి ప్రసంగించారు.

జిల్లాకలెక్టర్ శ్రీ అసదుల్లా సయీద్ తమ అధ్యక్షోపన్యాసంలో తెలుగు భాషలో ప్రగతి పూర్ణమైన ఉద్యమాన్ని ప్రారంభించి కృత కృత్యుడైన మహాకవి గురజాడ రచనలను యితర భాషలలోనికి అనువదించవలసిన అవసరాన్ని నొక్కి చెపుతూ, సంచిక వెలువరించిన కార్యకర్తల కృషిని ప్రశంసించారు.

కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది.

హత్యా నేరంపై 11మందికి యావజ్జీవ శిక్ష

ఏలూరు అడిషనల్ సెషన్స్ జడ్జి తీర్పు

(ఆంధ్రభూమి విలేఖరి)

ఏలూరు, సెప్టెంబర్ 4

ఇక్కడకు దగ్గరలో ఉన్న బాదంపూడి గ్రామంలో ఎం. అప్పలస్వామి మరి 10 మంది దేవా బజార్ అనే అతనిని హత్య చేసిన నేరంపై, ఏలూరు అడిషనల్ సెషన్సు జడ్జి శ్రీ సయ్యద్ ఫిరాసత్ హుసేన్ వారందరికీ యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ కృష్ణారావాచారం ప్రాసిక్యూషన్ తరపున శ్రీ తోమ్మల వెంకటేశ్వరరావు ముద్దాయిల తరపున వాదించారు.

శ్రీ ఎస్. డి. పటేల్‌కు బ్రిటిష్ కౌన్సిల్ శిక్షణ సౌకర్యం

లండన్, సెప్టెంబర్ 4

బ్రిటిష్ కౌన్సిల్ ఆధ్వర్యాన ఏర్పాటవుతున్న సెలవులలో శిక్షణకు మద్రాసీకు చెందిన శ్రీ ఎస్. డి. పటేల్, శ్రీమతి పటేల్ హాజరవుతారు. ఈ తరగతులు యార్క్‌షైర్ లోని స్కార్ బరోలో ఏర్పాటవుతున్నది. 12 దేశములనుండి వచ్చే అభ్యర్థులతో కలిసి ఉంటూ వారి అభిప్రాయములను తెలుసుకొనడానికి బ్రిటన్ గ్రామీణ జీవితం పరిచయం చేసుకొనడానికి ఉపయోగపడుతుంది. ఈ సౌకర్యము.

పరిగ్గా ఈ తరగతులు జరిగే రోజులలోనే స్కార్ బరో క్రికెట్ ఉత్సవాలు జరుగుతవి. మిగతా అభ్యర్థులతో పాటు ఈ ఉత్సవాలకు శ్రీ పటేల్ హాజరై మేయరు ఏర్పాటుచేసే విందులో పాల్గొంటారు.

మాంచెస్టర్ సాంకేతిక కళాశాలలో పరిశ్రమల నిర్వహణ శిక్షణ పొందుతున్నారు. శ్రీ పటేల్. బ్రిటన్‌లో ప్రజల జీవితమును విదేశ విద్యార్థులకు పరిచయం చేసేందుకు బ్రిటిష్ కౌన్సిల్ వారు ఏర్పాటుచేసే తరగతులలో ఇదొకటి.

సికిందరాబాద్ గూడ్స్ షెడ్ ప్లాట్‌ఫారమ్‌మీద అగ్నిప్రమాదం

సికిందరాబాద్, సెప్టెంబర్ 4

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నేటిమధ్యాహ్నం సికిందరాబాద్ గూడ్సుషెడ్ ప్లాట్‌ఫారంమీద 23టపాకాయల ప్యాకెట్లు 13 ఈథర్ కేసులు ప్రమాదవశాత్తూ అగ్నిప్రమాదానికి గురయ్యాయి. దాదాపు 25 అడుగులఎత్తుకు మంటలు లేచాయి మూడుపైరుజంజన్లు రైల్వే పోలీసుదళంవారికి సహకరించడానికివచ్చాయి. రైల్వేపోలీసులు మంటలు ఆర్పటానికి 30 నిమిషాలు పోరాడాల్సివచ్చింది. గూడ్సుపెట్టెలో ఉన్న మరో 100టపాకాయల ప్యాకెట్లను కాపాడటంలో రైల్వేగూడ్సుశాఖ ఉద్యోగులు కృషిచేసారు. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే గూడ్సుపెట్టెను మంటలకు దూరంగా తీసుకువెళ్ళారు. ఈ వార్త అందినవెంటనే డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంటు శ్రీ జి. పి. జోషి డివిజనల్ సేఫ్టీఆఫీసర్ శ్రీ మెహదీఆలి, స్టేషన్ సూపరింటెండెంటు శ్రీ దయాశంకర్ ప్రమాదం జరిగినచోటుకు వెళ్ళి ఉద్యోగులకు సహకరించారు.

ఈ టపాకాయలు శివకాశీనుంచి, మద్రాసునుంచి వచ్చాయి. దీపావళిసందర్భంగా ఈ టపాకాయలను వివిధప్రదేశాలకు సంపటానికి ఏర్పాటు చేస్తుండగా ఒక ప్యాకెట్లోనుంచి పొగవస్తున్నట్టు గమనించారు.

ఉన్నట్టుండి వెంటనే పెద్దమంటలు లేచి 20గజాలదూరంలోఉన్న ఈథర్ ప్యాకెట్లకుకూడా అంటుకున్నాయి. ఈ ప్రమాదంవల్ల 5 వేల రూపాయలకు నష్టంవచ్చిందని అంచనావేసారు.

అధికార రహస్య పత్రాల వెల్లడిపై 25 కేసులలో దర్యాప్తు పూర్తి

వివరాల ప్రకటనకు శ్రీ సందా అభ్యంతరం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4 (యు. ఎన్ ఐ)

అధికార రహస్య పత్రాలు వెల్లడి అయిన 25 కేసులలో గత రెండు సంవత్సరాలుగా పరిశోధనలు జరుపబడ్డాయనీ ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఆ కేసులకు సంబంధించిన వివరాలు ప్రకటించడం సమంజసం కాదనీ పార్లమెంటులో దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ జి. ఎల్ నందా ఒక ప్రాతపూర్వకమైన సమాధానంలో తెలియచేశారు.

నిజామాబాద్‌లో చక్కెర లభించక ప్రజల ఇబ్బందులు

నిజామాబాద్, సెప్టెంబర్ 4

నిజామాబాద్ జిల్లా కమ్యూనిస్టు పార్టీశాఖ దీనిపై ప్రకటన చేస్తున్నది:

గత రెండు మాసములనుండి పట్టణంలో చక్కెరకొరకు ప్రజలుచాలాఇబ్బందులు పడుతున్నారు. చక్కెర పంపకం బాధ్యత రిటైల్ డీలర్లకు ప్రభుత్వం ఇచ్చినది. కూపన్లు జారీచేయటం, ఏ కుటుంబానికి ఎంత చక్కెర ఇవ్వాలో రిటైల్ డీలర్సే నిర్ణయం చేయుచున్నారు. అందువల్ల డీలర్సు తమ ఇష్టం వచ్చినట్లు పంపకంచేసి యథేచ్ఛగా బ్లాకు మార్కెట్లు సాగిస్తున్నారు. ప్రజలు పంచదారకొరకు అనేక ఇబ్బందులుపడి, బ్లాకు మార్కెట్టులోనే కొనుక్కోవలసివస్తుంది. అధికారులు ఇదంతా గమనిస్తున్నప్పటికీ ప్రజలు ఈ విషయాలను అధికారులదృష్టికి తీసుకొనివచ్చినప్పటికి, ఏ విధమైన చర్య తీసుకోనందువల్ల బ్లాకుమార్కెట్టు చేసే వ్యాపారులకు ఇంకా అవకాశం చిక్కి, విచ్చలవిడిగా బ్లాకుమార్కెట్టు చేస్తున్నారు పండుగల సందర్భములలో స్పెషలుకోటా ఇవ్వటం దానిలో ఎక్కువభాగం బ్లాకుమార్కెట్టులోనికి పోవటం జరుగుతున్నది అధికారుల అభిమానానికి పాత్రులయిన వారికి ఎక్కువ చక్కెర ఇవ్వటం, మిగిలినవారికి ఇవ్వకపోవటం జరుగుతున్నది. కార్యదక్షత గల అధికారులే ఈ పైఖరి అవలంబిస్తే సామాన్య ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో తోచక ఆందోళన చెందుచున్నారు.

ఈ సందర్భంలోనే నిజామాబాదు పట్టణంలో పేద ముస్లిం ప్రజలు ఇతర పేదప్రజలు, పండుగ సందర్భంలో స్పెషలు కోటాకొరకు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె. వెంకటేశ్వర్లు ఆధ్వర్యాన గత నెల 31న నిజామాబాదు డిప్యూటీ కలెక్టరుగారి వద్దకు రాయబారం వెళ్ళారు. కాని ఫలితం లేకపోయింది.

ఒక్కటిలో పంచదార కొరకు తిరిగే ప్రజలు ఎలా బ్లాకుమార్కెట్టువారిలో అర్థం కావటంలేదు. కార్యదక్షత గల అధికారి యీవిధముగా ప్రజలను అవమానపర్చటంతోచనియంవా స్తవంగాయిక్కడ బ్లాకు మార్కెట్టు జరిగి, ప్రజల ఇబ్బంది పడడానికి కారణం అధికారుల వైఖరి డీలర్సు అనే విషయం అందరికి తెలిసిన విషయమే.

మ్యూజియంల నిర్వహణ

మద్రాసులో అధ్యయన శిబిరం ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

భారతీయ శిల్పకళా ఖండాలు, వాటి ప్రదర్శనకు సంబంధించిన ప్రత్యేక పరోక్ష సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించేందుకు మద్రాసు నగరంలోని ప్రభుత్వ మ్యూజియంలో నిన్నటినుంచి సెప్టెంబరు 18 వరకూ, భారత, శిల్పకళాఖండాల పరిశీలన శిబిరం నిర్వహించ బడుతుంది.

రాష్ట్ర ప్రభుత్వాల పలహా సంప్రదింపులతో ఒక్కొక్క రాష్ట్రం మంచి యిద్దరేసి చొప్పున మొత్తం మందిని ఈ శిబిర చర్చలలో పాల్గొనడానికి ఆహ్వానించారు. ప్రముఖ విద్వాంసులు కూడ ఈ శిబిర చర్చలలో పాల్గొని ప్రసంగాలు కూడ యిస్తారు.

ప్రపంచ వైజ్ఞానిక సంస్థ మ్యూజియం శాఖ మాజీ అధిపతి, న్యూఢిల్లీలోని జాతీయ మ్యూజియం ప్రస్తుత డైరెక్టరు అయిన డాక్టర్ శ్రీమతి గ్రేస్ మోర్జే చర్చలను, ప్రత్యక్ష కృషిని నిర్వహిస్తారు

శ్రీ గురుమూర్తి లాల్ దర్వాజా మిడిల్ స్కూల్ సందర్శనం

హైదరాబాదు, సెప్టెంబర్ 4

రాష్ట్ర కార్మిక రవాణా శాఖమంత్రి శ్రీ బి. గురుమూర్తి లాల్ దర్వాజా వెంకటరావు మెమోరియల్ మిడిల్ స్కూల్ సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. కె. మూర్తి మంత్రికి అన్ని తరగతులు చూపించారు.

దేశ పునర్నిర్మాణంలో ఉపాధ్యాయులు విద్యార్థుల పాత్రపై మంత్రి ఉపన్యసించారు.

వర్కింగ్ కమిటీ మెంబరు శ్రీ మహాబూల్, వారాయణ, శ్రీ బి. వెంకటస్వామి ప్రసంగించారు. ప్రధానోపాధ్యాయులు వందన సమర్పణ చేసారు.

అదిలాబాద్‌లో అధికవర్షాల ఫలితంగా నష్టాలు

అదిలాబాద్, సెప్టెంబర్ 4 (ఎ.ఎన్.ఎస్)

అదిలాబాద్ జిల్లాలో అధిక వర్షాల వల్ల నష్టానికి గురియైన ప్రాంతాలలో రెవెన్యూ వసూళ్ళు నిలువుచేయాలని స్థానిక జిల్లాకలెక్టరు శ్రీ నరసింగ్ శాఖ ఉత్తరువు చేసినట్టు తెలుస్తూంది.

జిల్లాకలెక్టరు ప్రారంభంలో, వర్షాల వల్ల నష్టపడిన పైరులు, యిళ్లు మొదలైన వాటినిగురించి శ్రీ యుతులు విఠల్ రావు, దేవరావు, సుదర్శనరెడ్డి (పంచాయతిసమితి అధ్యక్షులు) ప్రభృతులతో చర్చించారు.

శ్రీ విఠల్ రావు, రెవెన్యూడివిజనల్ ఆఫీసర్, తహసిల్ దార్లతో కలిసి వరదబాధిత గ్రామాలకు వెళ్ళారు. ప్రస్తుతం వారికి ఎంతవరకు నష్టంకలిగిందీ తెలుసుకోవటానికి కృషిచేస్తూ, సాధ్యమైనంత వరకు సహాయం చేస్తున్నారు.

అదిలాబాద్ తాలూకాలో ఆగస్టు 16నుంచి 20వ తేదీవరకు నిర్విరామంగా వర్షాలు కురవటం వల్ల రైలు, రోడ్డు రవాణాకు అవాంతరం కలిగింది. సెప్టెంబరు వరదలవల్ల అనేక ప్రాంతాలు జలమయమైతాయి.

సిరిసిల్ల పంచాయతీలో ప్రాథమిక ఆరోగ్యకేంద్ర స్థాపనకు కృషి

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (ఎ. ఎన్. ఎస్) ఇటీవల జరిగిన ప్రత్యేక సమావేశంలో చేసిన నిర్ణయాన్ని అమలు పరించి సిరిసిల్ల పంచాయతి సమితిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థాపించటానికి ఏర్పాటు చేస్తున్నారు.

సమావేశ ప్రారంభంలో సిరిసిల్ల బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు, ఆరోగ్య కేంద్రం యొక్క లక్ష్యాలను, అవసరాలను వివరిస్తూ ఉపన్యసించారు.

ఈ కేంద్రాన్ని ఇల్లెంద గుంటవద్ద స్థాపించటం వల్ల, 15 గ్రామాలు ప్రయోజనం పొందుతాయి. సానిక గ్రామవాస్తవ్యుడు శ్రీ రామేశ్వర్ రెడ్డి రెండు యకరాల భూమిని విరాళంగా యిచ్చారు. శ్రీ బుచ్చిరెడ్డి అధ్యక్షత క్రింద ఏర్పరచిన ఆరోగ్యకమిటీ ఈ కేంద్రానికి రు. 10,000లు నిధి సమాలు చేయటానికి కృషి చేస్తుంది.

మలేసియా స్థాపన దృష్ట్యా సారవాక్ బోర్నియోలలో బ్రిటిస్ సన్నాహాలు

లండన్, సెప్టెంబర్ 4

ఆగ్నేయాసియాలోనిమూడు బ్రిటిష్ కిరిటీలకు ఆగస్టు31న కొత్తరాజ్యాంగ హోదా లభించినది. 1959నుంచీ దేశ పరిపాలనాధికారము లన్నింటినీ చలాయించుతున్న సింగపూర్ కు విదేశ వ్యవహారాలూ, దేశరక్షణలో సమాన పూర్తి అధికారములు లభించినవి. 1946నుంచీ బ్రిటిష్ ఏలుబడిగా ఉంటున్న సారవాక్ ఉత్తర బోర్నియోలకు దేశపాలనాధికారములు లభించినవి.

మలేసియా ఏర్పాటు కావలసి ఉండిన ఆగస్టు 31న ఈ రాజ్యములకు ఈ రాజ్యాంగ హోదా కొత్తగాలభించినది స్వతంత్ర మలేసియా సమాఖ్య సెప్టెంబర్ 16న ఏర్పడుతుంది.

ఆగస్టు 31-21 అర్ధరాత్రి కుచింగ్ లో సారవాక్ కు దేశపాలనాధికారములు లభించినందుకు చిహ్నంగా 21 తుపాకులను పేల్చినారు

ఉత్తర బోర్నియోలోని జెస్సెల్టన్ పట్టణాభివృద్ధి, ప్రకటన వర్షనమూ జరిగినవి-గుర్తుగా ఉత్తర బోర్నియో పేరును సబాగా మార్చినారు.

సింగపూరుకు పూర్తి స్వాతంత్ర్యం లభించినదని సింగపూరు ప్రధాన మంత్రి శ్రీ లీకువాన్ యూ ప్

దక్షిణవియత్నామ్‌లో బౌద్ధుల హక్కులు రక్షించాలి

సమితికి మహారాజకుమార్ నాగమ్‌ల్ విజ్ఞప్తి

గాంగ్‌టక్, సెప్టెంబర్ 4

టిబెట్‌లో కమ్యూనిస్టు పాలన ఏ విధమైన దమన విధానాన్ని అనుసరిస్తూ ఉన్నదో దక్షిణ వియత్నామ్‌లో జెమ్ ప్రభుత్వం కూడా అదే విధమైన విధానాన్ని అనుసరిస్తున్నదని ఇండియా మహాబోధి సంఘం అధ్యక్షుడు మహారాజ్ కుమార్ నామ్‌గల్ నేడు ఆరోపించారు.

దక్షిణ వియత్నామ్‌లో బౌద్ధులను హింసాకాండముండి రక్షించాలని ఆయన సమితికి విజ్ఞప్తి చేసారు.

దక్షిణ వియత్నామ్‌లో కాథలిక్ అల్పసంఖ్యా వర్గానికి మానవ హక్కులను అణచివేసే అధికారం లేదని ఆయన అన్నారు.

డాక్టర్ ప్రతాప్‌సింగ్ కేసుపై చర్చకు లోక్‌సభలో అభ్యర్థన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4 (పి. టి. ఐ.)

పంజాబ్ సివిల్ సర్జన్ డాక్టర్ ప్రతాప్‌సింగ్ దాఖలుచేసిన పిటిషన్‌ను పరిశీలనకు స్వీకరిస్తూ సుప్రీంకోర్టు వెలిబుచ్చిన అభిప్రాయంపై తీర్పు పై చర్చకు అనుమతివ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు నేడు అభ్యర్థించారు.

డాక్టర్ ప్రతాప్‌సింగ్ విషయంలో పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ గైకొన్న చర్యలు దురుద్దేశపూరితమైనట్టు సుప్రీంకోర్టు వెలిబుచ్చిన అభిప్రాయంవల్ల తెలుస్తున్నదని వారు పేర్కొన్నారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ప్రకాశ్ వీరశాస్త్రి ఈ విషయాన్ని స్పీకరు దృష్టికి తీసుకురాగా సభ్యుడు తెచ్చిన వాయిదా తీర్మానాన్ని తాను ఆమోదించలేదని స్పీకరు అన్నారు. ఈ విషయంపై వాయిదా తీర్మానం ప్రవేశపెట్టడానికి సభ్యుడు నోటీస్ ఇచ్చారు

ఈ విషయంపై కొంతమంది సభ్యులు శాలీ అటెన్షన్ నోటీస్ ఇచ్చారనిస్పీకరు తెలిపారు.

పంజాబ్ ముఖ్యమంత్రి చర్యల ఫలితంగా ఆ రాష్ట్ర ప్రభుత్వోద్యోగులలో తన ఉద్యోగం స్థిరంగా ఉంటుందా అనే అనుమానం నెలకొన్నట్టు సుప్రీంకోర్టు ప్రకటించిన అభిప్రాయంలో ఆధారం ద్యోతకమవుతున్నదని శ్రీ శాస్త్రి అన్నారు.

రాజ్యాంగం ప్రకారం రాష్ట్రప్రభుత్వాలు వర్తించని సందర్భంలోనూ రాష్ట్రపాలనవిఫలమయినసందర్భంలోను జోక్యం కలగచేసుకోవడం కేంద్రప్రభుత్వ ప్రధానకార్యమని ఆయన అన్నారు. పంజాబ్ ప్రభుత్వం తన విధి నిర్వహణలో విఫలమైనదని నిర్ధారణ కాలేదని అందువల్ల తాను తీర్మానాన్ని ఆమోదించలేదని స్పీకరు అన్నారు.

కమ్యూనిటి అభివృద్ధి ప్రణాళికల పురోగతి

ప్లానింగుశాఖ కార్యదర్శి శ్రీ సి. నరశింహం ప్రసంగం

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (ఎ. ఎన్. ఎస్)

"ఆంధ్రప్రదేశ్ దృష్ట్యా కమ్యూనిటి అభివృద్ధి ప్రణాళికల పురోగతి–వాటి అర్థధ్వని" అనే విషయాన్ని గురించి ప్లానింగుశాఖ కార్యదర్శి శ్రీ సి. నరశింహం ఈనెల 7వ తేదీ సాయంత్రం, గం 5–30 లకు ఉర్దూహాల్ కు ఎదురుగా ఉన్న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనమిక్స్‌లో ఉపన్యసిస్తారు.

జనరల్ అసెంబ్లీకి భారత ప్రతినిధివర్గం

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నాయకత్వం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

జనరల్ అసెంబ్లీ 18 వ సమావేశానికి హాజరు కానున్న భారత ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు అశోక్ మెహతా, యస్. యస్. మూరి, యమ్ ఆర్. మెర్చాంటీలు కూడా చేర్చుకోబడారు.

ఈ ప్రతినిధివర్గ సభ్యుల జాబితా నేడు ప్రకటించబడింది. శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తారు.

అయూబ్, భుట్టోలతో శ్రీ బాల్ చర్చలు

రావల్పిండి, సెప్టెంబర్ 4

అమెరికా ఉప విదేశాంగ మంత్రి శ్రీ జార్జ్ బాల్ నేడు ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్‌ను కలుసుకుని రెండు గంటలసేపు చర్చలు జరిపారు అమెరికా పాకిస్తాన్ దేశాల పరస్పర సంబంధాలపై వారు ఉభయులూ చర్చలు జరిపినట్టు తెలుస్తున్నది

అంతకుముందు శ్రీ బాల్, పాక్ విదేశాంగ మంత్రి భుట్టోను కలుసుకొని చర్చలు జరిపారు.

పాక్ విదేశాంగ మంత్రిగా భుట్టో కొనసాగింపు

రావల్పిండి, సెప్టెంబర్ 4 (పి. టి ఐ.)

ఊహాగానాలకు భిన్నంగా జడ్. ఎ భుట్టో–పదవికి చలనం ఏర్పడలేదు నేడు. ఇద్దరు కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారానంతరం, పాకిస్తాన్ ప్రభుత్వ మంత్రిత్వ శాఖల పునర్విభజనలో విదేశాంగ శాఖ నిర్వహణలో మార్పులు జరగలేదు

పరిశ్రమలు, సహజ సాధన సంపత్తి మంత్రిత్వ శాఖను శ్రీ భుట్టో నుండి కొత్తమంత్రి శ్రీ అబ్దుల్ అలీ మహమ్మద్‌కు అప్పగించారు అణుశక్తిశాఖ శ్రీ భుట్టో ఆధ్వర్యంలోనే ఉంది.

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశానికి హాజరయ్యే పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి శ్రీ భుట్టో నాయకత్వం వహిస్తారు.

కాశ్మీరీ భూకంపంవల్ల కలిగిన నష్టం వివరాలు

శ్రీనగర్, సెప్టెంబరు 4 (పి టి ఐ)

బడ్‌గామ్ తహశీలు ప్రాంతంలో భూకంపం ప్రమాదంలో మరణించిన 79 మంది శవాలను ఇంతవరకు బయటకు తీసినట్లు నేడు కాశ్మీర్ అసెంబ్లీలో కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీగులామ్‌మహమ్మద్ వెల్లడిచేశారు.

60 గ్రామాలలో 2వేల గృహాలు నాశనమైనాయనీ 5వేలవరకు ఇండ్లు పాడై పోయాయనీ కూడ ఆయన చెప్పారు,

బాధితులకు సహాయ కార్యక్రమాలు అతి త్వరితగతిని ఏర్పాటు చేయబడుతున్నాయనీ వీలైనంత త్వరలోవారికి పునరావాసం కల్పించడానికి తగిన ఏర్పాట్లు చేయబడగలవనీ ఆయన అసెంబ్లీకి హామీఇచ్చారు.

బీరేన్ మిత్రాకు ఒరిస్సా ముఖ్యమంత్రి పదవి

తన వారసుని ఎన్నికకు పోటీ ఉండబోదని పట్నాయక్ ప్రకటన

భువనేశ్వర్, సెప్టెంబర్ 4

తన వారసుని ఎన్నిక విషయంలో పోటీ ఉండబోదని ఒరిస్సా ముఖ్యమంత్రి పట్నాయక్ నేడు ఇక్కడ అన్నారు శ్రీ బీరేన్ మిత్రా తప్పకుండా తన వారసుడుగా నియమితులు కాగలరని ఆయన అన్నారు,

బొకారోపై త్వరలో ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

విదేశ సహాయంతో నిమిత్తంలేకుండా బొకారో కర్మాగార నిర్మాణాన్ని కొనసాగించడానికి భారత ప్రభుత్వం కృతనిశ్చయమై ఉన్నదని. కేంద్రఉక్కు–భారీ పరిశ్రమలమంత్రి శ్రీ ని. సుబ్రహ్మణ్యం పార్లమెంటులో తిరిగి దృఢీకరించనున్నారు.

ఐ. ఎల్. టి. డి సిబ్బంది తొలగింపునకు ట్రేడ్ యూనియన్ల అసమ్మతి

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (ఎ. ఎన్. ఎస్)

ఐ ఎల్. టి. డి. సంస్థ "బాహుళ్య స్థాయిలో 600 మంది కార్మికులను, 700 మంది సిబ్బందిని పనిముండి తొలగించినందుకు" అసమ్మతిగా ఆందోళనను ప్రారంభించాలని, ఆంధ్రప్రదేశ్ ఐ ఎన్. టి. యు. సి. శాఖ, వివిధ ట్రేడ్ యూనియన్ శాఖలకు విజ్ఞప్తి చేసింది.

"తక్కువ సిబ్బందితో అధిక లాభాలు ఆర్జించాలనే స్వార్థాశయంతో సిబ్బందిని తొలగించటం జరిగిందనీ, ఈ చర్య పారిశ్రామిక ఒప్పందపు తీర్మానం యొక్క సిద్ధాంతానికి విరుద్ధంగా వుందనీ," ఐ. ఎన్. టి. యు. సి. ఆంధ్రశాఖ జనరల్ కార్యదర్శి శ్రీ వి. జగన్నాథరావు చేసిన ప్రకటనలో పేర్కొనబడిన ఐ ఎల్. టి. డి సంస్థపైన సూచించిన ఒప్పందంలో ఒక భాగస్వామి.

సైనికసంస్థ నుంచి సిబ్బంది తొలగింపును అరికట్టి, వారికి రక్షణను కల్పించటానికి, శ్రీ జగన్నాథరావు ఈ దిగువ కార్యక్రమాన్ని సూచించారు;

రాష్ట్ర ముఖ్యమంత్రికి, కేంద్ర కార్మిక మంత్రికి టెలిగ్రాములు పంపటం సిబ్బంది తొలగింపును అరికట్టాలని కోరుతూ ప్రభుత్వానికివంటే విజ్ఞాపన పత్రంపైన కార్మికులందరి సంతకాల సేకరణ, బహిరంగ సభలు జరుపటం:

వచ్చే అక్టోబర్ నెల మొదటి వారం రాష్ట్ర ముఖ్యమంత్రికి, కేంద్ర కార్మిక మంత్రికి విజ్ఞాపన పత్రాలు పంపాలని నిర్ణయించారు.

సంతాప సభలో అల్లూరికి జోహార్లు

(1వ పేజీ తరువాయి)

అంచంచలమని ముఖ్యమంత్రి అన్నారు. తన విశ్వాసాలమ నిర్భయంగా ప్రకటించగల ధైర్య స్థైర్యయుతుడనీ గాంధీని వ్యతిరేకించి పోరాడిన అయన కమ్యూనిస్టు పార్టీ సభ్యుడనీ, జైలులో ఉండగా తన కమ్యూనిస్టుల సహచరులకూ తనకు అభిప్రాయాలు కలవడం లేదని అయన గ్రహించారనీ, శ్రీ సుందరయ్య తదితర కమ్యూనిస్టు నాయకులకు వారు సరిస్తున్న జాతి వ్యతిరేక ధోరణి తప్పనీ నచ్చచెప్పడానికి యత్నిస్తానని అందులో విఫలమైతే తాను కాంగ్రెసులో చేరుతానని శ్రీ అల్లూరి తమ మిత్రులతో అన్నారని 1946లో జైలు నుండి విడుదలై వచ్చి తన యత్నం విఫలం కాగా ఆపార్టీని విడనాడి కాంగ్రెస్‌లో చేరారని ముఖ్యమంత్రి వివరించారు. అప్పటి నుండి ద్విగుణీకృత ఉత్సాహంతో కాంగ్రెసుకు సేవచ్చసారనీ ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ జీవితాన్ని తీర్చి దిదడంలో ప్రముఖ పాత్ర వహించారనీ శ్రీ సంజీవ రెడ్డి వివరించారు.

స్వయంకృషితో ఉన్నతి నందుకొన్న ప్రతిభాశాలి

అల్లూరి తమ స్వయంకృషితో అట్టడుగునుండి అత్యున్నతినందుకొన్నారనీ, ప్రథమ వర్ణాయం అరెస్టయినప్పుడు అయనకు ఆంగ్లభాషాపరిచయం బహు స్వల్పమనీ, జైలులో ఉండగా ఇంగ్లీషే కాక హిందీలో సైతం పాండిత్యాన్ని పాంచారనీ ఆ రెండు భాషలలో ఆయన అనర్గళంగా మాట్లాడగల వక్త అయినారనీ ముఖ్యమంత్రి అన్నారు.

1958 లోనే ప్రథమ వర్ణాయంగా అల్లూరి అస్వస్థులైనారనీ, అప్పటినుండి క్రమంగా ఆయన ఆరోగ్యం క్షీణిస్తూ వచ్చిందనీ, మృత్యువుతో ఇంతకాలంగా పోరాటం సాగించి చివరకు అయన నిన్న కన్ను మూసారని ముఖ్యమంత్రి అన్నారు.

అల్లూరి పతి శ్రీమతి అన్నపూర్ణమ్మ త్యాగ నిరతిని ముఖ్యమంత్రి ప్రశంసించారు.

అల్లూరి అస్తమయంతో రాజకీయ రంగంలో మహోజ్జ్వలమైన ఒక నక్షత్రం రాలిపోయిందని లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు జోహార్లు అర్పించారు.

అగ్రశ్రేణి విప్లవవాది

అల్లూరివి నిజమైన మిత్రుడుగా శ్రీ వి. బి. రాజు అభివర్ణించారు. ఆయనతో కలసి పనిచేయడంలోనే కాక, ఆయనను ప్రభావితంచేయడం కూడా ఎంతో హర్షదాయకమైనదని శ్రీ వి.బి. రాజు అన్నారు. విప్లవ వాదిగా అల్లూరి అభ్యుదయకరమైన భూసంస్కరణలు అవసరమని దృఢంగా వాదిస్తుండేవారనీ, పదిబలాల సమస్యపై ఆయన ఏకాగ్రదీక్షతో కృషి చేశారనీ, ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ఆయన ఒకరని శ్రీ వి బి రాజు అన్నారు. విస్తృత రూపంలో అవతరించనున్న రాష్ట్రానికి అభ్యుదయకరమైన సుస్థిరమైన నాయకత్వాన్ని ప్రాప్తింపచేయడానికై శ్రీ సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా ఎన్నికకావడానికి దోహదం చేసింది అల్లూరే అని శ్రీ వి. బి. రాజు అన్నారు. అల్లూరిని పోలిన రాజకీయ నాయకులు చాలా అరుదు అని ముఖ్యమంత్రి అన్నారు. ఆయనకున్న విజ్ఞత త్యాగనిరతివల్ల ఆయన ఆధునిక భారత అగ్ర నాయకులలో ఒకరు కావలసిందని శ్రీ వి. బి. రాజు అన్నారు. అధికారాన్ని నెరపాలనే కాంక్ష ఒక్కటే ఆయన మహోజ్వల శీలంలోని కళంకమని శ్రీ వి. బి. రాజు అన్నారు. అల్లూరి సంస్మరణార్థం చిరకాలం నిలిచే వసతేదైనా తలపెట్టడం సముచితమన శ్రీ వి. బి. రాజు సూచించారు.

మీర్ అహమ్మద్ అలీఖాన్ జోహార్లు

అల్లూరి అనుంతత దేశభక్తుడనీ, వ్యక్తిగత సుఖ సౌఖ్యాలను తృణప్రాయంగా వించిన రాజకీయవాది అని శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ ప్రశంసించారు.

విశాలాంధ్ర నిర్మాతలలో అగ్రగణ్యుడు

అల్లూరి ఉన్నత యోధాగ్రేసరుడనీ తనకు ప్రేమపాత్రమైన అశ్యానికై దృఢసంకల్పంతో పోరాడే సామర్థ్యం కలవాడనీ,ఎదుటవారికి నచ్చచెప్పకల వక్త అనీ, అందరితో మైత్రి నెరపగల సహృదయుడనీ స్వయంకృషితో పైకివచ్చిన ప్రతిభాశాలి అనీవిశాలాంధ్ర నిర్మాతలలో ఆయనొకరనీ, శ్రీ ప్రకాశానందరెడ్డి జోహార్లు అర్పించారు.

సోషలిజంలో అచంచల విశ్వాసం

అల్లూరి మృతిపట్ల తదితర ఉపన్యాసకులతోపాటు విజారాన్ని వ్యక్తం చేస్తూ సోషలిజంలో ఆయన విశ్వాసం అచంచలమనీ, మందహాస వదనంతో అందరినీ మిత్రులుగా చేసుకోగలవారనీ శాసన సభ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పిల్లల మర్రి వెంకటేశ్వర్లు జోహార్లు అర్పించారు. శాసన సభ్యుడు శ్రీ టి విరాఘవులు కూడా ప్రసంగించారు.

సంతాప తీర్మానం

అల్లూరి మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ ఆయన కుటుంబానికి సానుభూతి తెలుపుతూ సభ తీర్మానించింది.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సంతాప సందేశం

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య తమ సంతాప ప్రకటనలో ఇలా అన్నారు: రాజకీయాలలో ఎంతోకాలంగా వారు సహచరుడు. ప్రియమిత్రుడు వైన శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ఆకస్మిక మరణ వార్తను విని చాలా విచారించుచున్నాను

1930 సంవత్సరంలో శ్రీ సత్యనారాయణరాజు యువజన ఉద్యమంలో పనిచేసే రోజులలో ప్రథమంగా ఆయనతో నాకు పరిచయ మేర్పడినది. ఆనాడేర్పడిన ఆ పరిచయం ఆయనను నాకెంతో సన్నిహితులను చేసింది. భారత స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో ఎన్నోత్యాగాలుచేసి, ఎంతోకాలం జైలు జీవితం గడిపిన సహసశీలి అయన ఆరోగ్యంలో పవ జీవితమంతా కారాగార వాసమునకు అంకితమిచ్చి సౌఖ్యాలను, ఆరోగ్యాన్ని తృణప్రాయంగా చూచిన త్యాగశీలి తాను నమ్మిన సిద్ధాంతాలతోసం బంధువులను మిత్రులను తుదకు తన సర్వస్వం వదులుకోవడానికి కూడా వెనుదీయని ధైర్యశాలి అయిన రాజకీయ విప్లవకారుడ్ని వాటిని అమలు జేయుటలో దృఢమైన పట్టుదల ఆయనకు ఉగ్రవాదంతో అభిన్నవిద్య. జీవితమంతా సంఘర్షణతో గడిపిన విప్లవవీరుడు, పోరాటంలో ఆయనను జయించగలిగింది ఒక మృత్యువు మాత్రమే. ఆంధ్రదేశం ఒకమణిపూసను పోగొట్టుకున్నది

ప్రజారంగంలో శ్రీ అల్లూరి పట్టి ఉద్యమంలోనూ పాల్గొన్నారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా, కొంతకాలం కార్యదర్శిగా కొంతకాలం పనిచేసి ఆంధ్ర కాంగ్రెసును పటిష్టంగా నిర్మించిన ప్రతిభాశాలి ఆయన ఆయన సేవలకు ఆంధ్రదేశమూ, ముఖ్యంగా ఆంధ్ర కాంగ్రెసు ఆయనకెంతో రుణపడియున్నది. కొంతకాలం అఖిల భారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా పనిచేసి దేశరాజకీయాలలో ప్రముఖ పాత్ర వహించుటేగాక ఎన్నో సమస్యలను పరిష్కరించగలిగిన ధీశాలి. తన హృదయాలంలో ముఖ్యంగా ఉత్తేజపూరితమైన వాగ్ధాటితో ప్రత్యర్థుల హృదయాలను సైతం చూరగొన గలిగిన మహావక్త. అట్టి మహనీయుడు ఇప్పుడు మనలనుండి వేరు చేయబడటం విధివైపరీత్యం. ఆంధ్రదేశమంతా శోక సంతప్తమైనదనుటలో సందేహం లేదు. ముఖ్యంగా కాంగ్రెసు సంస్థను పునరుజ్జీవితం చేయుటకు ప్రయత్నం జరుగుచున్న ప్రస్తుత సమయంలో ఆంధ్ర కాంగ్రెసు ఒక మహావ్యక్తిని, సమర్థుడైన నాయకుని కోల్పోయింది వారి ఆత్మకు శాంతి కలుగుగాక యని భగవానుని ప్రార్థించుచున్నాను. మాటల ద్వారా పోరాడుటకు సాధ్యపడదని వారి కుటుంబానికి నా హృదయ పూర్వక సానుభూతిని తెలియ జేస్తున్నాను.

వారు చేపట్టిన ప్రతి కార్యక్రమమును పట్టుదలతో నిర్వహించి కాంగ్రెసు సంస్థ పురోగతికి నాయకత్వలా కృషిచేసి వారి పట్ల నిజమైన భక్తిశ్రద్ధలను ప్రదర్శించవలసినదిగా కాంగ్రెసు వాదులందరినీ కోరుచున్నాను. ఆ విధంగా వారి ఆత్మ శాశ్వత శాంతి పొందగలదని విశ్వసిస్తున్నాను.

అల్లూరి మరణానికి హరిజన యువక సంఘం సానుభూతి

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (ఎ.ఎస్ ఎస్)

సానిక హరిజన యువక సంఘం కార్యవర్గ సమావేశం నిన్నటి దినం జవహర్ నగర్ (చిక్కడపల్లి)లో జరిగింది. శ్రీ ఎం. నరసరాజు అధ్యక్షత క్రింద జరిగిన సమావేశంలో మాజీ మంత్రి ఎ ఐ.సి.సి. జనరల్ కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ఆకస్మిక మరణానికి సంతాపం వెలిబుచ్చుతూ సానుభూతి నిర్యాణం చేశారు. కార్యదర్శి శ్రీ పి. యలసదాస్ శ్రీ అల్లూరి దేశ సేవా నిరతిని గురించి ప్రసంగించారు.

హిందీ ప్రచారసభ సంతాపం

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (ఎ.ఎస్.ఎస్)

దక్షిణభారత హిందీ ప్రచారసభ, ఆంధ్రశాఖ (హైదరాబాద్) కార్యదర్శి సిబ్బంది, సభ ఉపాధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఆకస్మిక మృతిని గురించి తెలుసుకోగానే, నిన్నటి దినం సభ కార్యాలయంలో సంతాపసభ జరిపారు. దివంగత అల్లూరి ప్రజాసేవను ప్రశంసిస్తూ సానుభూతి తీర్మానం చేసారు

పై తీర్మానంలో యిలా వుంది:

"దక్షిణభారత హిందీ ప్రచారసభ ఆంధ్రశాఖ (హైదరాబాద్) సిబ్బంది. ప్రముఖ నాయకుడు, దక్షిణభారత హిందీ ప్రచారసభ ఆంధ్రశాఖ ఉపాధ్యక్షులు, అయిన శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ఆకస్మిక మరణానికి గాఢ సంతాపం వెలిబుచ్చుతూ. వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుకున్నారు. భగవంతుడు అల్లూరి సత్యనారాయణ రాజు ఆత్మకు శాంతి కలిగించాలని ప్రార్థిస్తున్నారు."

దక్షిణభారత దేశంలో హిందీ ప్రచారోద్యమ వ్యాప్తికి ప్రజాసేవారంగంలో కావించిన విశిష్ట సేవకు అల్లూరి గుణగణాలను శ్రీయుతులు సి. హెచ్. లక్ష్మీనారాయణ శర్మ, వేమూరి రాధాకృష్ణమూర్తి గుంటువల్లి రాజగోపాలన్ ప్రభృతులు శ్లాఘించారు

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు మృతికి సంతాపమానదన దక్షిణభారత హిందీ ప్రచార సభ కార్యాలయం ఇచ్చాళ మూశారు.

నెహ్రూ, అట్లీ ఉద్బోధ

(1వ పేజీ తరువాయి

నని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

శాంతి, సౌఖ్యాలతో వర్ధిల్లే నవ ప్రపంచ నిర్మాణంలో ఇండియా ఇతరులకు మార్గదర్శకత్వమై నాయకత్వం వహించగలదని లార్డు అట్లీ ఆశాభావం ప్రకటించారు.

గాంధీజీ ప్రభావం

గాంధీ మహాత్ముని ప్రభావానికి లోనైన ఉత్తరం భారతీయులు వనుద్ధేశ్య ప్రభుత్వ లక్ష్యాన్ని అంగీకరించడానికి బహుశా తగినవారు కాగలరని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. లోపాలు ఉన్నప్పటికీ ఐక్యరాజ్య సమితి ప్రపంచ దేశాలమధ్య సహకారాభివృద్ధికి పునాదులు వేసిందనీ, ఇదే క్రమేణా ప్రపంచ వ్యవస్థకు దారితీయవచ్చునని అన్నారు శ్రీ నెహ్రూ.

నిరాయుధీకరణ ఆవశ్యకత

అణ్వస్త్ర ఉత్పత్తితో యుద్ధం పరస్పర వినాశకరంగా పరిణమించిందనీ, శాంతి భద్రతల రక్షణ పోటీలో కీర్తిస్థాయి వరకు నిరాయుధీకరణను పాటించడం అత్యవసరమని లార్డ్ అట్లీ పేర్కొన్నారు శాంతిసాధనలో సమితి కృషి ఫలప్రదం కాలేదని అన్నారు.

రష్యా, చైనాలు ఈ సిద్ధాంతాన్ని ఆమోదించ బోరని అడగవచ్చుననీ, అయితే ఆరెండు దేశాలు సైతం ఇతరులతో కలవగలరని తమకు విశ్వాసం కలదని అన్నారు లార్డ్ అట్లీ.

శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో ఇలా అన్నారు.

సహకారాన్ని అభివృద్ధి పరచుకోవడం అవసరమని మానవ జాతి చరిత్ర చాటుతున్నది. చిన్నచిన్న రాజ్యాలు విభేదాలు పెద్ద పెద్ద రాజ్యాల స్థాపనకు దోహదం చేసాయి.

మొత్తం ప్రపంచానికి ఏకైక ప్రభుత్వ వ్యవస్థ ఏర్పాటు కావలసిన దశలో ఇప్పుడు మనం ఉన్నాము. అని అన్నారు శ్రీ నెహ్రూ,

ప్రపంచంలో ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఐక్యరాజ్యసమితి వ్యవస్థాపాన్ని పరిరక్షించడానికి కృషి జరగాలని శ్రీ నెహ్రూ అన్నారు.

వినియోగదారుల సహకార సంఘాల స్థాపనా కార్యక్రమం

వర్తమాన ఆర్థిక సంవత్సరాంతంలోగా అమలు జరపగలమని (శ్రీ) యస్. కె. డే హామీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 (పి.టి.ఐ.)

వినియోగదారుల సహకార సంఘాల నెలకొల్పే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కార్యక్రమాన్ని వర్తమాన ఆర్థిక సంవత్సరాంతంలోగానే అమలు పరచగలమని కేంద్ర సమాజాభివృద్ధి సహకార శాఖల మంత్రి శ్రీ యస్. కె. డే నేడిక్కడ ప్రకటించారు.

కేంద్ర సమాజాభివృద్ధి మంత్రిత్వశాఖ పార్లమెంటరీ సలహాసంఘ సమావేశంలో వినియోగదారుల సహకార సంస్థల కార్యక్రమ పురోగతిని సమీక్షిస్తూ శ్రీ డే పైవిధంగా అన్నారు. ఉన్నత స్థాయిలోని నిర్వహణ సిబ్బంది, సహకార సంస్థల ద్వారా పంపిణీ ప్రైవేట్ రంగంలో ఉత్పత్తి అయిన సరకులు లభ్యం కావడం. వినియోగదారుల సహకార సంస్థలను నడిపే సిబ్బంది అందుబాటులో ఉండడం అనే మూడు అంశాలపై కార్యక్రమం ఆధారపడి ఉన్నదని ఆయన అన్నారు.

బియ్యం కొనుగోలుకు ఇండియా, దక్షిణ వియత్నామ్ ఒప్పందం

సైగాన్, సెప్టెంబర్ 4

నిన్న ఇక్కడ జరిగిన ఒక ఒప్పందాయ అనుసరించి భారతదేశం, దక్షిణ విన్నిత్నామ్ నుండి పదివేలటన్నుల బియ్యాన్ని కొనుగోలు చేస్తుంది దక్షిణవియత్నామ్ బియ్యాన్ని ఇండియా కొనడం ఇదే తొలిసారి.

బెయిల్ శ్రీ కృష్ణన్ పట్నాయక్ విడుదలకు సుప్రీంకోర్టు ఉత్తర్వు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 (యు.యస్.ఐ.)

దేశరక్షణ నిబంధనలక్రింద జారీచేసిన పార్లమెంటు సభ్యుడు శ్రీ కృష్ణన్ పట్నాయక్ (లోహియా సోషలిస్టు గ్రూప్)ను బెయిల్‌పై విడుదల చేయవలసిందిగా సుప్రీంకోర్టు నేడు ఆదేశించింది.

శ్రీ పట్నాయక్ చేసిన కొన్ని ప్రసంగాలు ఒరిస్సా రాష్ట్రంలో జాతీయ రక్షణకై జరుగుతున్న కృషికి భంగకరమని అభిప్రాయం ఆయన రక్షణ నిబంధనలలోని 80 నిబంధన 5,6 (బి) క్లాజులను ఉల్లంఘించారనీ, ప్రభుత్వం పేర్కొనలను ఆరోపించింది. ఆయనకు ఒరిస్సా హైకోర్టు బెయిల్ నిరాకరించింది ఆ నిర్ణయంపై సుప్రీంకోర్టుకు అపీలు చేసుకోవడానికి ఒరిస్సా హైకోర్టు అనుమతి ఇచ్చింది.

'పాక్-చైనా మైత్రివల్ల నీవో లక్ష్యాలే దెబ్బతినగలవు'

అయూబ్‌ను జార్జ్‌బాల్ హెచ్చరించినట్టు న్యూయార్క్ టైమ్స్ కథనం

న్యూయార్క్, సెప్టెంబర్ 4

కమ్యూనిస్ట్ చైనా, పాకిస్తాన్‌ల సన్నిహిత సంబంధంవల్ల, అమెరికా, పాక్‌మైత్రీ భావానికి అంతరాయం కలగగలదని, జార్జ్ బాల్; ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌ను హెచ్చరించినట్టు న్యూయార్క్ టైమ్స్ పత్రిక నేడు పేర్కొన్నది.

పరస్పర భద్రతకై పాకిస్తాన్ అమెరికాలు చేసుకున్న సైనిక ఒప్పందాలు, కమ్యూనిస్టు దురాక్రమణ తత్వానికి పూర్తిగా విరుద్ధమైనవని, చైనాతో పాకిస్తాన్ సంబంధాలవల్ల ఈ ఒప్పందాలకు ముప్పే దెబ్బతినగలదనీ శ్రీ బాల్, ప్రెసిడెంట్ అయూబ్‌ను హెచ్చరించినట్టు, అమెరికన్ అధికార వర్గాలవారు అన్నారు.

సెప్టెంబర్ 25న కామరాజ్ స్థానే నూతననాయకునిఎన్నిక

మదరాసు, సెప్టెంబర్ 4

కామరాజ్ స్థానే నూతన నాయకుని ఎన్నుకునే నిమిత్తం మదరాసు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఈ నెల 25న సమావేశం కానున్నది. అక్టోబర్ 2, గాంధీ జయంతివాటికి మదరాసులో నూతన మంత్రివర్గం ఏర్పడగలదు.

ఫ్రెంచి మాజీ ప్రధాని మహామాన్ మృతి

పెట్జ్, తూర్పు ఫ్రాన్స్, సెప్టెంబర్ 4 (ఫ్రాన్స్ మాజీ ప్రధాని యమ్. రాబర్ట్ షూమాన్ నేడు మరణించారు. ఆయన వయస్సు 77 సంవత్సరాలు.

నేరాలలో తుపాకుల ఉపయోగం

అవరోధ పరిశోధనా పద్ధతులపై ప్రసంగం

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (ఎ ఎన్.ఎస్)

"కాల్పులకు వినియోగించే ఆయుధములు–వాటివల్ల కలిగేగాయాలు అనే విషయాన్నిగురించి సుల్తాన్ బజార్‌లోని మెడికల్ సైన్సెస్ ఇనస్టిట్యూట్ 1వ ఉపన్యాసశాలలో, ఈనెల 6వ తేదీ శుక్రవారం సాయింత్రం గం5.15లకు గోష్ఠి జరుగుతుంది.

కలకత్తాలోని సెంట్రల్ డిటెక్టివు ట్రెయినింగుస్కూలు అధ్యాపకులు శ్రీ ఎన్.ఎస్.సుబ్బాస్కార్ కాల్పుల అయుధాలు ఉపయోగించిన చేరదృశ్య పరిశోధనను గురించి ఉపన్యసిస్తారు, శ్రీ జౌహారి డాక్టర్ ఐ భూషణరావు ప్రభృతులు ఈ గోష్ఠిలో ప్రసంగిస్తారు.

వ్యాయామూర్తి శ్రీ. పి. జె. రెడ్డి ఈ సదస్సుకు అధ్యక్షత వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ.కె.కె.నంబియార్ చైర్మన్‌గా ఉంటారు.

నగరంలో ఉపాధ్యాయ దినోత్సవం

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (ఎ. ఎన్. ఎస్):

అఖిలభారత ఉపాధ్యాయుల సంఘేమ దినం యిక్కడ ఈనెల 5 6 తేదీలలో రవీంద్రభారతిలో జరుగుతుంది.

రాష్ట్ర విద్యాశాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు 5వ తేదీ సాయంత్రపు తొలి సమావేశానికి అధ్యక్షత వహిస్తారు,

ఆరవ తేదీనాటి సమావేశానికి వ్యాయామూర్తి శ్రీ గోపాల్‌రావు ఎళ్ళేటి అధ్యక్షత వహిస్తారు. రెండుదినాలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.

ఫోనిక్స్ వస్త్రాలు

మీ

ట్రాలీమెన్ వేతనాల పెంపుదలకు రైల్వేబోర్డు సమ్మతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4 (పి టి ఐ.)
గ్యాంగ్ పని వారి విషయంలో మాదిరిగానే ట్రాలీసిబ్బందిలో 20 శాతానికి పైగ్రేడు ఇండియన్ రైల్వే ఫెడరేషన్‌కు రైల్వేబోర్డు ప్రతినిధులు నిన్నటి సమావేశంలో గైకొన్న నిర్ణయం వల్ల లాభ లభిస్తుంది.

థర్డ్‌మెన్ సిబ్బంది ప్రత్యేక అలవెన్సుకు విడబాడనవరరం లేదని ఫెడరేషన్ నిన్న జారీచేసిన ప్రకటనలో పేర్కొన్నది.

రైల్వే సిబ్బంది పిల్లలు ఎక్కడఉన్నా రక్షణ విషయంలో ప్రమాదం లేకుండా వారి విద్యాభివృద్ధికి తగు సహాయం చేయడానికి రైల్వేబోర్డు అంగీకరించింది.

స్టేషన్ మాస్టర్లు, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ల వేతనాల స్కేళ్ళను పెంపొందించే విషయమై వివిధ సూచనలను పరిశీలించి మూడు వెంట్లోగా నిర్ణయం గైకొనగలమని బోర్డు హామీనంచేసింది. లోకోపైలట్లు, కేరేజ్ డిపోల సిబ్బంది వేతనాలను కూడా పెంచే విషయం పరిశీలనకు బోర్డు అంగీకరించింది.

విజయలక్ష్మి పండిత్ కెరో పయనం

బొంబాయి, సెప్టెంబర్, 4 (పి టి.ఐ)
ఐక్యరాజ్యసమితిలో భారత ప్రతినిధి వర్గానికి నాయకురాలైన మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మి పండిత్ నిన్నరాత్రి కైరోకు బయలుదేరి వెళ్ళారు ఆమె న్యూయార్క్ వెళ్ళలోయే మధ్యలో ఘనా, నైజీరియా దేశాలు సందర్శిస్తారు.

శ్రీమతి విజయలక్ష్మి పండిత్ సెప్టెంబర్ 7వ తేదీనుంచి 9వ తేదీవరకు నైజీరియాలో పర్యటిస్తారనిలాగోస్‌లో వేడుకలధికారపూర్వకంగా ప్రకటించారు ఆమె అక్కడ నైజీరియా ప్రధాని టఫేవా బలేవాను, విదేశాంగమంత్రి జాజా వాచుకూను కలుసుకుంటారు.

రాష్ట్రాలిక గవర్నరుగా చైవాని ప్రమాణ స్వీకారం

పనిపోర్ రాజీభవన్‌లో శ్రీ పాచ్. కె చైవాని మహారాష్ట్ర రాష్ట్రాలిక గవర్నరుగా ప్రమాణ స్వీకారం చేసారు

మహారాష్ట్ర హైకోర్టు రాష్ట్రాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ వై. ఎస్. లూంబి అయనచేత ప్రమాణస్వీకారం చేయించారు.

శ్రీ చైవాని శ్రీమతి విజయలక్ష్మి పండిత్ ఇండియాకు తిరిగి వచ్చేవరకు మహారాష్ట్ర రాష్ట్రాలిక గవర్నరుగా వ్యవహరిస్తారు.

ఇంటిపన్ను బకాయి వసూలు

హైదరాబాద్, సెప్టెంబర్ 4(ఎ.ఎన్.ఎస్)
హైదరాబాద్ జిల్లా హయాత్‌నగర్ మి. డి. ఒ శ్రీ నిరంజన్ లాల్ షా కొత్తపేట, కోరమగూడ పంచాయితీలు ఇళ్ళ పన్ను బకాయికింద 100 రూపాయలు వసూలు చేసాయని తెలియజేసారు ఇళ్ళ పన్నులు వసూలు చెయ్యటానికి కృషిచేసిన ఉద్యోగులను అభినందించారు.

విజయవాడలో రిక్షాల సమ్మె

(ఆంధ్రభూమి ప్రతినిధి)
విజయవాడ, సెప్టెంబర్ 8
నిన్న రిక్షా యజమానుల సంఘం ఘర్షు చేసిన ప్రతిపాదనలు, రిక్షా డ్రైవర్ల సంఘం వారు తిరస్కరించడంతో, యిక్కడి రిక్షాలసమ్మెయింకా కొనసాగే పరిస్థితులే కనబడుతున్నాయి. పోలీస్ అసిస్టెంట్ సూపరెండెంట్ బిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మరుసిళ్ళచిట్టి, చేసిన ప్రయత్నం నిష్ప్రయోజనమైంది. రిక్షాల యొక్క విడి భాగాలు, ట్యూబులు రేట్లు పెరిగినందువల్ల రిక్షాల బాడుగ 25 నయా పైసాలు పెంచాలని రిక్షాలు డ్రైవరు చేతులు మారకూడదని సూచించారు. రిక్షాలళ్ళను చేతులు మార్చుకునే స్వాతంత్ర్యం వారి కున్నదని డ్రైవర్ల సంఘంవారిస్తోంది రిక్షాయజమానులసంఘం కాంగ్రెస్ పార్టీకి, డ్రైవర్ల సంఘం కమ్యూనిస్టుపార్టీకి అనుబంధమైనవున్నాయి.

గాంధీ ఆయిల్ ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ సొసైటీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
కాకినాడు సెప్టెంబర్ 4
గాంధీ ఆయిల్ యిండస్ట్రియల్ కోఆపరేటివ్ సొసైటి వార్షిక సాధారణ సమావేశ చాలామంది సభ్యులు కానందున, సెప్టెంబర్ 10వ తేదీకి వాయిదా వేయబడింది ఈ సమావేశానికి శ్రీ చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు.

సెప్టెంబర్ 9వ తేదీన శ్రీ అశ్వత్థ నారాయణకు సన్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
విజయవాడ, సెప్టెంబరు 4
సినిమా రెగ్యులేషన్స్ రూల్సు 1962 సవరణ సంఘం సమావేశాలలో పాల్గొని సినిమాహాలుల యజమానులకు విలువైన సేవలను చేసినందుకు శ్రీ రామాటాకీస్ అధినేత శ్రీ టి అశ్వత్థ నారాయణకు సెప్టెంబర్ 9వ తేదీన పద్మ ఐ హాలు కరించి సన్మానించాలని శ్రీ ఆర్. వి గిరిజా ప్రసాద్ అధ్యక్షతన సమావేశమైన స్థానిక సినిమా ప్రదర్శకుల సంఘం తీర్మానించింది.

ప్రణాళికలపై వ్యాస రచన పోటీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
కరీంనగర్, సెప్టెంబర్ 4
కరీంనగర్ జిల్లా పంచాయితీ శాఖల కార్యాలయం యొక్క జిల్లా సమాచార కేంద్రంలో, ఈ నెల ఒకటవ తేదీన, కరీంనగర్, యస్. ఆర్. ఆర్. ప్రభుత్వ కళాశాల, విద్యార్థులకు "జాతీయ ఆర్థిక పరిస్థితి పద్ధతులు" అనే అంశంపై వ్యాసరచన పోటీ, నిర్వహించబడింది.

శ్రీ రాజభోజ్ కలకత్తా రాక

కలకత్తా, సెప్టెంబర్ 4 (పి. టి. ఐ)
కేంద్రపాలిత ప్రాంతమైన అండమాన్‌లో కాంగ్రెసు ఎన్నికలు నిర్వహించిన ఎ ఐ. సి. సి. సభ్యుడు శ్రీ పి. ఎస్ రాజభోజ్ నిన్న ఇక్కడకు తిరిగివచ్చారు ఆయన కేంద్ర పాలిత ప్రాంతంలో పదాపు మూడువారాలు రిటర్నింగ్ ఆఫీసర్‌గా పనిచేసారు.

క్లైయర్ పోర్టులో జిల్లా కాంగ్రెస్ కమిటీవారు ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ రాజభోజ్ భారత ప్రభుత్వంయొక్క ప్రజాస్వామ్య స్వాతంత్ర్యాన్ని కాపాడి, ప్రజలు ప్రజా స్వామ్యాన్ని శక్తివంతం చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

జగిత్యాల గ్రంథాలయ సంఘం నూతన అధ్యక్షుని ఎన్నిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)
జగిత్యాల సెప్టెంబర్ 4
ఆగస్టు 30వ తేదీన పాయింత్రం జగిత్యాల స్థానిక గ్రంథాలయ సంఘం సమావేశం కరీంనగర్ జిల్లా స్థానిక గ్రంథాలయ అధికారసంఘం అధ్యక్షుడు శ్రీ బి వెంకటరామారావు అధ్యక్షతన గ్రంథాలయ భవనంలో జరిగింది.

జగిత్యాల ప్రాంచి పలహాసంఘానికి శ్రీ కె. మల్లారెడ్డి అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

జగిత్యాల పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ జోగయ్య గ్రంథాలయ అభివృద్ధికి తమ చేయగలిగినంత సహాయం చేస్తానని హామీఇచ్చారు

లోకల్ లైబ్రరి అథారిటీ సలహా సంఘం సభ్యుడు శ్రీ ఎం నరసింహారెడ్డి ప్రసంగిస్తూ శ్రీ మల్లారెడ్డి అధ్యక్షుడుగా ఎన్నికయినందుకు అభినందించి ఆయన ఈ పదవికి సరైన వారన్నారు.

జగిత్యాల పంచాయితీ సమితి అధ్యక్షుడు, శ్రీయుతులు పి రామకృష్ణయ్య శివరామగుప్త నూతన అధ్యక్షుని అభినందించారు

శ్రీ మల్లారెడ్డి తనను అధ్యక్షునిగా ఎన్నుకొన్నందుకు కృతజ్ఞత తెలియజేసి గ్రంథాలయ అభివృద్ధికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు

శ్రీ బి వెంటకరామారావు వందన సమర్పణతో సమావేశం పూర్తయింది

బషీర్‌బాగ్ ట్రైనింగ్ కాలేజి విద్యార్థి సంఘం ఎన్నిక

హైదరాబాదు, సెప్టెంబరు 4 (ఎ ఎన్ ఎస్)
బషీర్ బాగ్ ప్రభుత్వ ట్రైనింగ్ కాలేజి విద్యార్థి సంఘం ఎన్నికలు సోమవారం బాడు జరిగాయి. ఈ క్రిందివారు విద్యార్థి సంఘానికి ఎన్నికయ్యారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి టి ఎం గజ్‌దాని, అధ్యక్షులు, శ్రీ బి రాజారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ బి రామానందం, కార్యదర్శి, శ్రీ సి భూమయ్య, సహాయ కార్యదర్శి. కె జ్యోతిలోకాధికారి.

అబ్కారీ వేలంపాట పెరుగుదల

నిజామాబాదు, సెప్టెంబర్ 4
గత వారం జరిగిన అబ్కారి హాలాలవల్ల ప్రభుత్వానికి గత సంవత్సరంకన్నా 9 లక్షల రూపాయల ఎక్కువ ఆదాయం కలిగింది.

37 మంచినీటి బావులు తవ్వించడానికి గజ్వేల్ పంచాయతీ సమితి

స్థాయీ సంఘం ఆమోదం

వంగారెడ్డి, సెప్టెంబర్ 4
ఆగస్టు 31వ తేదీనగజ్వేల్ పంచాయితీ సమితి స్థాయీసంఘం సమావేశం పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. భీమ్ రెడ్డి అధ్యక్షతన జరిగింది సమితి ప్రాంతంలో 37 మంచినీటిబావులు త్రవ్వించేందుకు స్థాయీసంఘం అనుమతించింది. బావికి 8500 రూపాయల చొప్పున మంజూరుచెయ్యాటానికిఅనుమతించారు. జామ సహాయ పథకంకింద ప్రారంభించిన ధర్మారంచామరకుంటరోడ్డు ఎత్తు పెంచే ప్రతిపాదనకు స్థాయీ సంఘం అనుమతించింది

కామరాజ్ పథకం : రాష్ట్ర రాజకీయాలు

(2వ పేజీ తరువాయి)

సంవత్సరాలలో వడివడిగా క్షీణించిపోతున్నది. కళాశాలలు, విశ్వవిద్యాలయాలు తదితర సంస్థలలో ప్రవేశం విషయంలో రకరకాల ఆంక్షలు పెట్టడమే ఇందుకు కారణం. ఉన్నత విద్యా వకాశాలను పొంది దేశానికి బహుమతులుగా ఉపయోగపడగల అనేకమంది యువకులు రిజర్వేషన్ల పద్ధతివల్ల ఆ అవకాశాలను పోగొట్టుకుంటున్నారు.

షెడ్యూల్డు కులాలు షెడ్యూల్డు తెగలవారు సాంఘికంగానూ ఆర్థికంగానూ పైకి రావడానికి పొరకార్యాలు తప్పక ఉండవలసిందే. వారికి రిజర్వేషన్లు రాజ్యాంగరీత్యానే కల్పించబడ్డాయి. అవి నిజమయినవికూడా, కొన్ని కులాల ప్రాతిపదికపై వెనుకబడిన వర్గాలన్న పేరుతో యీ రిజర్వేషన్ల పద్ధతిని ఇతర కులాలకూ వర్గాలకూ విస్తరింపజేయడం సంతమాత్రం ధర్మంకాదు.

ఆర్థిక ప్రమాణం

ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు చెందిన ప్రతిభావంతులయిన విద్యార్థుల విద్యాభ్యాసానికి పాఠాలుచెప్పలు ఇచ్చి సహాయపడడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలుజరిపే పథకాన్ని ఇక్కడ జ్ఞాపకం చేసుకోవడం అవసరం. ఆ పథకక్రింద నెలకు రు. 800 లు లేక అంత తక్కువ ఆదాయాలుగల కుటుంబాలలోని పిల్లలకు ఉన్నత విద్యాకోర్సులలో చేర్చుకోబడినవారికి పి యు. సి. ముందు దశకు నెలకు రు. 75 లనుంచి రు. 100 లూ, ఆ పైకోర్సులకు వందిరూపాయలనుంచి రు. 125లు స్టయిఫెండ్లుఇస్తారు. పి యు.సి.ముందుదశకు 800 స్కాలర్ షిప్పులూ, పి. యు సి. అనంతర విద్యకు వందస్కాలర్ షిప్‌లూ, పోటీ పరీక్షల ఫలితాల ఆధారంగా ఇవ్వబడతాయి. ఇతరత్రా ఉన్నతవిద్య అభ్యసించడానికి అవకాశాలు లేని మేధావంతులయిన యువతీయువకులకు యిది బహుచక్కటి అవకాశం.

ఉపాధ్యాయుల బాధ్యతలు

ఈ సంవత్సరం సెప్టెంబరు ఐదవ తేదీన క్రిందటి సంవత్సరం మాదిరిగానే జాతీయ అధ్యాపక దినోత్సవాలు దేశవ్యాప్తంగానూ, ఆంధ్రప్రదేశ్‌లోనూ జరుగుతాయి అధ్యాపక సంఘేమ జాతీయ నిధికి విరాళాలను సేకరించడానికి ఆరోజున ప్రత్యేక కృషి జరుగుతుంది. యువజనులను వృద్ధిలోకి తెచ్చి వారిని శీలవంతులుగా తీర్చిదిద్దడం అధ్యాపకులు వహించే పాత్రను ఆరోజు సమగ్రమంతటా బహిరంగ సమావేశాలు జరిపి వివరించాలి.

అధ్యాపకుల ప్రతిపత్తినీ, జీత భత్యాలను మెరుగుపరచడానికి ఇప్పుడు గట్టి కృషి జరుగుతున్నది. అధ్యాపకులు తమ శక్తి సామర్థ్యాలను పెంపొందించుకుని తమ విద్యుక్త ధర్మాలను కడు సమర్థవంతంగా నిర్వహించ గలిగితేనే యీ కృషి ఫలవంత మవుతుంది ప్రతి అధ్యాపకుడూ ఆత్మ పరిశోధన చేసుకుని యీ విషయంలో తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహిస్తున్నదీ, లేనిదీ చూచుకోవాలి. మన పాఠశాలలలో విద్యాప్రమాణాలు క్షీణించడం ప్రమాదాలు బాగా దిగజారిపోయాయి, ఇందుకుశ్రద్ధ, ఆత్మవిశ్వాసం లేని అధ్యాపకులే చాలవరకు బాధ్యులు అని చెప్పాలి. ఈ అభిప్రాయాన్ని తొలగించి తమ విద్యుక్తధర్మాలను సక్రమంగా నిర్వహించగలమని అధ్యాపకులు వేడు ప్రతిజ్ఞ చేయాలి.

మైసూరు రాష్ట్రంలో మధ్యాహ్న భోజనపథకం

బెంగుళూరు, సెప్టెంబర్ 4 (పి. టి. ఐ)
మైసూర్ రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకాన్ని, ఈ నెల 18వ తేదీన, అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ ప్రారంభిస్తారు.

పదువేలకుపైగా ప్రాథమిక పాఠశాలలోని, సుమారు ఐదులక్షల మంది విద్యార్థులు యీ పథకం కిందికి వస్తారు కేంద్ర సంస్థ వారి సహాయంతో ఈ పథకం అమలు జరుపబడుతుంది.

ఈ పథకాన్ని ప్రత్యేక పెట్టుబడితో భారత దేశంలో, మైసూరు రాష్ట్రం అంతటా కేంద్ర సంస్థ వారి సహాయంతో అమలుజరపబడే యీ పథకం గడిచిన యిన్నటికి కరీ లక్షమంది పాఠశాలా విద్యార్థులు లబ్దిపొందుతున్నారు.

విద్యానగర్ హైస్కూల్ విద్యార్థి సంఘం ప్రారంభోత్సవం

హైదరాబాదు, సెప్టెంబరు 4 (ఎ.ఎన్.ఎస్)
విద్యానగర్ లోని, యస్ వి. యస్. హైస్కూల్, విద్యార్థి సంఘం ప్రారంభోత్సవం గతవారం స్కూలు ఆవరణలో జరిగింది

ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖ ప్రధానాచార్యులు శ్రీ కె లక్ష్మీ రంజనం అధ్యక్షత వహించారు.

శ్రీ దివాకర్ల వెంకటావధాని. స్కూలు ప్రధానాధ్యాపకులు శ్రీ ఎ సూర్యనారాయణ ప్రభుతులు ప్రసంగించారు. శ్రీ ఎ. నారాయణరెడ్డి వందన సమర్పణ చేశారు.

గురుస్వామి మృతికి విజయవాడ రైల్వే సిబ్బంది సంతాపం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
విజయవాడ, సెప్టెంబర్ 4
దక్షిణ రైల్వే మజ్దూర్ సంఘం ప్రాంచి కార్యనిర్వాహక సంఘం సమావేశం నిన్న జరిగింది. ఈ సమావేశంలో సెప్టెంబర్ 2వ తేదీన మద్రాసులో మరణించి అలిండియా రైల్వే ఫెడరేషన్ అధ్యక్షుడు ఎస్. గురుస్వామి మరణానికి గాఢ సంతాపం తెలియజేస్తూ ఒక తీర్మానం చేసారు రైల్వే కార్మికులకు అయనచేసిన సేవను ప్రత్యేకంగా పేర్కొని ఆయన మరణానికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి సందేశం పంపించారు.

గురంగూడలో మధ్యాహ్నభోజన పథకం ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (ఎ.ఎన్.ఎస్)
సోమవారంనాడు గురంగూడ గ్రామంలో హయాత్‌నగర్ పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ మధుసూధనరెడ్డి మధ్యాహ్నంలోభోజన పథకానికి ప్రారంభోత్సవం చేసారు.

సర్పంచ్ జి, చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. పిల్లలకు పాఠశాలమీద దృష్టిని లిపేటట్లు చెయ్యడంలో మధ్యాహ్నం భోజన పథకం ప్రముఖ పాత్ర వహిస్తుందని శ్రీ చెన్నారెడ్డి అన్నారు

తమ పిల్లలు ప్రతిరోజూ బడికి వచ్చేటట్లు పిల్లల తలిదండ్రులు శ్రద్ధవహించాలన్నారు.

దాదాపు 60 మంది పిల్లలకు మధ్యాహ్నం భోజనాలు పెట్టారు.

విద్యలో ప్రతిభచూపిన ఒక హరిజన విద్యార్థికి 20 రూపాయలు బహూకరించారు.

"అధ్యాపక దినోత్సవాన్ని విజయవంతంచేయాలి"

విజయవాడ, సెప్టెంబర్ 4
అఖిల భారతోపాధ్యాయ జయంతిని ఉపాధ్యాయ సోదరులు జయప్రదం చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి విజ్ఞప్తి చేస్తున్నారు.

కార్యదర్శి శ్రీ ఎ. పూర్ణ చంద్రరావు తమ విజ్ఞప్తిలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

జండాల అమ్మకం మొదలైన వాటి ద్వారా ఉపాధ్యాయ సంక్షేమ నిధి వసూలులో రాష్ట్ర ఉపాధ్యాయుల అగ్రస్థాన మలంకరించగలరని నమ్ముతున్నాను ఉపాధ్యాయులే రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి పదవుల నలంకరించి యున్నారనుట మరువరాని విషయం ఉపాధ్యాయుడు నవజీవాన్ని నవ్య సమాజాన్ని నిర్మించగలడను సత్యసత్యమును చాటి సాయిని పెంపొందించుకొని దేశాభివృద్ధికి పాటుపడాలని గూడ సూచిస్తున్నారు.

"మన ఉపాధ్యాయ సంఘాన్ని పటిష్టం చేయాలి.

గురువులపట్ల కర్తవ్యం

(2వ పేజీ తరువాయి)

యూపుదిద్దడంలో తాను ప్రధాన పాత్ర వహించవలసి ఉన్నదని భావించేలా చెయ్యవలసి ఉన్నది ఇటువంటి భావం కలుగచేయడానికే ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించ బడుతోంది రాష్ట్రపతి జన్మదినంకూడా ఈరోజే కావడంతో ఈ దినోత్సవానికి మరింత ఔచిత్యం అబ్బింది. ఈ రోజున విద్యార్థులు తలిదండ్రులు సమాజంలో ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులను అభిమానించి గౌరవించడం తమవిధి అనేవిషయం గుర్తుకు తెచ్చుకోవాలి. భవిష్యత్తాంధ్రోదయ నిర్మాణంలో అత్యంత ప్రముఖ పాత్ర వహిస్తున్న ఉపాధ్యాయులపట్ల తమ గౌరవం వ్యక్తంచేయడానికి ఉపాధ్యాయుల సంక్షేమ నిధికి భూరి విరాళాలు ఇవ్వాలి.

శ్రీ అల్లూరి మృతిపట్ల గవర్నరు సంతాపం

హైదరాబాద్, సెప్టెంబర్ 4
ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ నగేశ్ శ్రీ అల్లూరి మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఆయన కార్య శూరుడైన రాజకీయ నాయకుడని, ఆంధ్రరాష్ట్ర నిర్మాణంలో గట్టి కృషిని చేశారని అన్నారు.

శ్రీ రాజు మృతివిని కలాలచిన్మయం చెందాను. ఆయన కార్య శూరుడైన రాజకీయ నాయకుడు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణంలో గట్టికృషిని చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన మృతివల్ల దేశానికి తీరని నష్టం వాటిల్లింది." అని గవర్నర్ అన్నారు.

ఎ. ఐ. సి. సి. కార్యాలయ సిబ్బంది సంతాపం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 4 (పి. టి. ఐ)
శ్రీ అల్లూరి నిత్యనారాయణరాజు మృతికి, ఎ. ఐ సి సి. కార్యనిర్వాహకులు, ఉద్యోగులు, తమగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

మఖ్దూమ్ మొహియొద్దీన్ సందేశం

తెలంగాణా కౌన్సిల్ ప్రతిపక్ష నాయకుడు మఖ్దూమ్ మొహియొద్దీన్ శ్రీ అల్లూరి మరణానికి తమ సంతాపం తెలుపుతూ, "ఆంధ్రరాష్ట్ర ప్రజా జీవితంలో ప్రముఖ రాజకీయ నాయకుణ్ణి కోల్పోయాం, ఆయన్ని మంత్రిగాను లోటి సభ్యునిగాను, ఎరుగుదును ఇతరులు చెప్పేదానిని శ్రద్ధగా వినేవారు ఆయన చెప్పేటప్పుడు ఉద్రేకపూరితంగా చెప్పేవారు, ఆయన తన ఆరోగ్యాన్ని వైద్యులసలహాను కూడా లెక్కకు చేయకుండా కష్టపడిపనిచేసేవారు కమ్యూనిస్టు పార్టీ తరపున, నా తరపున వారికుటుంబానికి నా హృదయ పూర్వక సంతాపాన్ని తెలియ పరుస్తున్నాను" అని అన్నారు.

విజయవాడలో సంతాపం

(ఆంధ్రభూమి విలేఖరి)
విజయవాడ, సెప్టెంబర్ 4
శ్రీ అల్లూరి నిత్యనారాయణరాజు మరణవార్త వినగానే స్థానిక కాంగ్రెస్ నాయకులు వారికుటుంబానికి తమసంతాపాన్ని తెలియజేశారు.

"కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ సంస్థను పునరుద్ధరింపబూనిన యీ సమయంలో శ్రీ అల్లూరి మరణం, మన రాష్ట్రానికి తీరని నష్టం. శ్రీ రాజు ధైర్యసాహసాలు, నిజాయితీకల నాయకులు. ఆయన మంత్రిగాను, కాంగ్రెస్ నాయకుడుగాను, రాష్ట్రానికి, దేశానికి మంచి సేవచేశారు. ముఖ్యమంత్రికి వారికి అభిప్రాయ భేదాలున్నప్పటికి ఆయన ముఖ్యమంత్రికి పుడికుజంలా వుండేవారు," అని శాసన సభ్యులు డాక్టర్ చలపతిరావు అన్నారు.

"ఆంధ్రప్రదేశ్, ఒక కాంగ్రెస్ రత్నాన్ని కోల్పోయింది. ఆయన యే విషయాన్ని గూర్చి మాట్లాడినా అది చాలా మంది ప్రజలని ఆకర్షించేది కీ. శే. సర్దార్ బంధువారాయణరాజు, శ్రీ అత్మకూరి గోవిందారావ్యులు, శ్రీ మాగంటి బాపినీడులలో కలసి ఆయన ఉప్పవత్యాగ్రహాన్ని నడిపించారు" అని లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు శ్రీ జి. యస్. రాజు, తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు

కృష్ణాజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీశాసన సభ్యులు, శ్రీ మరుపిళ్ళ చిట్టి, తమ సంతాప సందేశంలో "అల్లూరి మరణం వల్ల సంభవించిన నష్టాన్ని ఏయితర నాయకులుపూడ్చలేరన్నారు.

సభ్యాంధ్ర కళా కేంద్రం

"సామాన్య కుటుంబంలో జన్మించి స్వాతంత్ర్యం సమరంలో, యోధుడ్గా పరుదుగా, దేశ సేవచేసి ఉన్నత విద్యావంతుడై (స్వశక్తివల్ల) అఖిలభారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిపదవినిర్వహించి మంత్రిపదవుడుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మహోన్నత సేవచేసిన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు మరణానికి శ్రీ సభ్యాంధ్ర కళాకేంద్రం, నిజాంద్రాబాద్. తరపున జోహారుల్చిస్తున్నాను.ఆంధ్రప్రదేశ్ కాదు భారతదేశం ఉన్నంత వరకు "అల్లూరి" వంశనామ ధేయం చిరస్మరణీయం, వారి జీవితం ఆదర్శనీయం, వారి కుటుంబానికి నాసానుభూతిని తెలియ పరుస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలుగుగాక!"అని శ్రీ సభ్యాంధ్ర కళాకేంద్రం ప్రధాన కార్యదర్శి శ్రీ యమ్. వి. యన్. చలపతిరావు తమసానుభూతి సందేశంలో పేర్కొన్నారు.

ఆర్మూరుతాలూకాలో శిస్తు రెమిషన్

రైతులకు 2 1/2 లక్షల లాభం

నిజామాబాదు, సెప్టెంబర్ 4
ఆర్మూరు తాలూకాలోని కొన్ని గ్రామాలలో నిజాంసాగరు నీరు వ్యవసాయానికై రైతులు వినియోగించుకొంటున్నారు. కాని వీరికి రెండు పైరులకు కావలసినంత నీరు లభ్యంకానందువల్ల చాలా నష్ట కష్టాలను అనుభవిస్తున్నారు. ప్రభుత్వం మాత్రం శిస్తు రెండు కిస్తులకు వసూలుచేస్తుండినది. భూములకు రెండు పైరులకు కావలసిననీరు సరఫరా చేయవలెనని, లేని పక్షాన శిస్తు తగ్గించవలెనని రైతులు ప్రభుత్వాన్ని కోరుతూ ఉన్నారు.

ఈ మధ్య ఆర్మూరు తాలూకా శాసన సభ్యులు శ్రీయుతులు జి రాజారామ్; అంబ్రాపూరు రంగారెడ్డి; చౌటపల్లి హన్మంతరెడ్డి కూడా పై రైతుల విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకొనిరాగా. రెవిన్యూ మంత్రి అదేశంపై రెవెన్యూబోర్డు ద్వారా విచారింపబడి, మూడవవంతుశిస్తు మాఫీచేస్తు ప్రభుత్వం ఆర్డరు పంపింది దీని వల్ల రైతులకు 2 1/2 లక్షల రూపాయల లాభం కలిగింది. ఇకముందుకూడా శిస్తు ఇలాగే వసూలు చేస్తారు

నియమితకాలం దాటిన తరువాత దుకాణాలు తెరచిఉంచిన నందుకు శిక్ష

హైదరాబాద్, సెప్టెంబర్ 4 ఎ.ఎన్ ఎస్
నియమితకాలం దాటిన తరువాత కూడా దుకాణాలు తెరచిఉంచినందుకు మొజంజాహి మార్కెట్ లో ప్రఖ్యాతి పొందిన ముగ్గురు గుడ్డల వర్తకులకు లేబర్ కోర్టు ప్రెసైడింగ్ ఆఫీసర్ శ్రీ డి. సుబ్బారావు శిక్షవిధించారు.అందులో ఒకరికి 200 రూపాయల జుర్మానాకు మిగిలిన ఇద్దరికి 100 రూపాయల జుర్మానాను విధించారు. ఆ ప్రాంతం దుకాణాల ఇనస్పెక్టర్ శ్రీ మాజీ సైయ్యద్ రిని వట్టుకున్నారు.

హరిజన సేవక్ మండలిలో శ్రీ విఘ్నేశ్వర పూజ

హైదరాబాద్, సెప్టెంబర్ 4
చుడిబజార్ లోని హరిజన్ సేవక్ మండల్ భవనంలో వదిరోజుల పాటు శ్రీ విఘ్నేశ్వర పూజ జరిగింది. ఈ నెల ఒకటవ తేదీన శ్రీ చెన్నయ్య, శ్రీ బాబు, శ్రీ మైసయ్య, శ్రీ కిష్టయ్య తదితరుల సహాయంతో అన్నదానం చేసారు. శ్రీ విఘ్నేశ్వర రథోత్సవం జరిగింది.

నిజామాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థి సంఘం

నిజామాబాదు, సెప్టెంబరు 4
ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థి సంఘ ఎన్నికలు ఆగస్టు 30 వ తేదీన జరిగినవి క్రింది నూతన కార్యనిర్వాహకమిటి ఎన్నికైంది.

అధ్యక్షుడు:— శ్రీ యస్. నర్సింగరావు, ఉపాధ్యక్షుడు:— శ్రీ శ్రీహరి, ప్రధాన కార్యదర్శి:— శ్రీ మొహమ్మద్ గౌమద్దీన్ కోశాధికారి:— శ్రీ పి. ప్రభాకరరావు సాంస్కృతిక కార్యదర్శి:— శ్రీ ఎ. లోకాభిరాం గేమ్స్ కార్యదర్శి శ్రీ ఎ. సాయికుమార్.

కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్సు మజ్దూరుసభ

నిజామాబాదు, సెప్టెంబరు 4
హైదరాబాదు కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్సు మజ్దూరుసభ, బోధన్ టెనరల్ కాడి మీటింగు ఆగస్టు 27న జరిగింది. నూతన సంవత్సరానికై క్రింది కార్య నిర్వాహక వర్గం యేకగ్రీవంగా ఎన్నుకోబడింది.

అధ్యక్షుడు. శ్రీ యస్. వి. రెడ్డి, ఉపాధ్యక్షుడు, శ్రీ సయ్యిద్ మొహమూద్, ప్రధాన కార్యదర్శి. శ్రీ బంగారి బాబు, సంయుక్త కార్యదర్శి. శ్రీ శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ కార్యదర్శి, శ్రీ పాషామియా, కోశాధికారి. శ్రీ అమీనుద్దీన్.

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం కార్యవర్గ సమావేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
విజయవాడ, సెప్టెంబర్ 4
ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం కార్య నిర్వాహకవర్గం పటమటలో సర్వోత్తమ భవనంలో శ్రీ కోటాటి నారాయణరావు అధ్యక్షతన సమావేశమయ్యారు, కార్యనిర్వాహక వర్గంలో ఉన్న ఖాళీలలో శ్రీయుతులు జాన్ వెంకటనరసయ్య, మహీధర జగన్మోహనరావు, శ్రీమతి సూర్యదేవర రాజ్యలక్ష్మి దేవిలను సభ్యులుగా నియమించారు. శ్రీమతి రాజ్యలక్ష్మిదేవిని వారాయ కార్యదర్శిగా ఎన్నుకొన్నారు. శ్రీగాడిచర్ల హరిసర్వోత్తమరావు జీవితచరిత్రను వ్రాస్తున్న శ్రీ ఎం. వీరభద్రరావుకు 500 రూపాయలు ఇవ్వాలని నిశ్చయించారు.

పూనాలో జరగనున్న ఇండియా ప్రత్యేక గ్రంథాలయాలు, సమాచార సంఘం 5వ వార్షిక సమావేశానికి ప్రతినిధిగా వెళ్ళడానికి శ్రీ వేదులను ఎన్నుకొన్నారు.

పూనాలో జరగనున్న పుస్తకప్రదర్శనానికి తమ కేంద్రం పుస్తకాలు కొన్నింటిని పంపాలని వారు తీర్మానించారు.

గ్రంథలయోద్యమంలో ప్రముఖ కార్యకర్తలైన బి. వెంకట శేషయ్య ఈడ్పుగంటి రత్నమాంబల మరణానికి సంతాపం తెలియజేస్తూ ఒక తీర్మానం చేసార